The first Telugu Bi-weekly in andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు దక్కన్

103224

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ | శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ర శ్రావణశు॥ ౧ బుధవారము 3-8-32 | సంచిక ౨౬

ఒట్టావా సమావేశము

భారతభూమి యెఱుంగవలసిన విషయములు

(హరి సర్వోత్తమరావుగారు ఎం. ఏ.)

ఒట్టావా సమావేశ మారంభమయినది. గొప్పగొప్ప కమిటీ లేర్పడుచున్నవి. ఉపన్యాసము వెనుక ఉపన్యాసము జరుగుచున్నది. పత్రికలలో టెలిగ్రాములమీద టెలిగ్రాములు ప్రకటించుచున్నారు. పత్రికాధిపతులు వ్యాసములు వ్యాఖ్యలు వ్రాయుచున్నారు.

బ్రిటిషు సామ్రాజ్యమట. అందులో మన భారతభూమి చేరియున్నదట. ఆ సామ్రాజ్యము యొక్క వ్యాపారవృద్ధి కొఱకీ సమావేశములు. సామ్రాజ్యములోని యొక్కొక్క భాగపు లాభము అందరి దృష్టిలో నున్నదట. ఇదియొక పక్షపు వాదము.

భారతభూమికి ఇంకను స్వాతంత్ర్యము చిక్కలేదు. అంకిత భూమిగా నున్నది. ఈ భూమి పక్షమున ఒట్టావాకు దయచేసిన ప్రతినిధి సర్కారువారు పంపినవాడు. అతడు భారతీయుడే కావచ్చును. అతడు చెప్పినట్లుగా ఇండియాలో గవర్నరు జనరలుగా నుండునట్టి బ్రిటిషు పెద్దమనుష్యుడు ఇండియా శాసనసభ యేకాభిప్రాయముతో నప్పగు ఆర్థికముగా ఈ దేశముయొక్క మూలము బ్రిటిషు గవర్నమెంటుగారు త్రోసివేయుచు పోవచ్చును. కాని ఇది యంతయు బ్రిటిషువారికి నష్టము కలుగనియంతకాలము పనికివచ్చునే కాని వారికి నష్టము కలిగే మొదట మూడు గడియలలో నెగిరిపోవును. అందుచేత మనకు ఈ ఒట్టావాలో జరుగు ప్రయత్నముల ఫలముండదు. అనునది రెండవ పక్షపు వాదము.

రెంటిని మించినవాదము మూడవదొకటి కొందఱర్థశాస్త్రజ్ఞులు చేయుచున్నారు. ఈ వాద మేకపక్షము భారతభూమి సంబంధమునగాదు, బ్రిటిషుభూమి సంబంధమున్నగాదు ఇది ప్రపంచము లోని యెల్లరాష్ట్రములకు సంబంధించినది లోకమంతయు నేటిదినము ఒక్క కుటుంబమయిపోయినది. అమెరికా ఫ్రాంసు దేశములు బంగారములు నిలువబెట్టుకొని పోటుపోవుచుటచేత లోకము అల్లాడిపోవుచున్నది. రష్యా కొల్లలుగా గోధుమ పండించి లోకములోనికి త్రోయుటతో వ్యాపారము వననిధిలో కలసినది. జపాను జర్మనీలు బ్రహ్మాండమయిన సామగ్రి చౌకరకములు సృష్టించసముచేత వాడలేనంత వస్తువిస్తారి పరిశ్రమలకు లోకమంతటను బీదుబడ చేసినది. ఒక్కొక దేశమును తన కవ్వటికి మేలనితోచిన ఎగుమతి దిగుమతి సుంకములను వేసుకొని ఎప్పటికప్పుడు తమ కనువని తోచిన వ్యాపారపు షరతులను రహస్యముగాను బహిరంగముగాను ఇతర దేశాలతో కుదుర్చుకొని యెప్పటికప్పుడు తనకు లాభమని తోచిన చలామణి నాణ్యముల జాదవుపెత్తుకువేసి ఇప్పటి మహాంధకారము తెచ్చిపెట్టినవి. దీని ప్రతీకార మాలోచించుట సర్వశాస్త్రముల పని. బ్రిటిషుసామ్రాజ్యపు పని మాత్రమే కాదు. అందుచేతనే ఆయుధ విసర్జన సభలు, ప్రపంచపు నాణ్యముల విచారణసభలు, ప్రపంచపు సుంకముల పరిశీలనసభలు మున్నగు సభలు నానారాష్ట్ర సమితి సభయొక్క ఉపాంగములుగా జరుగుచున్నవి! ఇవియన్నియు పోవుమార్గ మొక్కటి. బ్రిటిషు సామ్రాజ్య సమావేశము పోవుమార్గ మింకొకటి యగుట, తప్పదు అప్పుడు లోకసంక్షోభ మెప్పటికంటె నెక్కువై కోలాహలము జనింపగలదు. కావున నీ సమావేశము వలన ఫలములేదను పక్షము మూడవది

ఇన్ని చర్చలును సిద్ధాంత రాద్ధాంతములును భారతభూమిలోని సామాన్యప్రజల క్షేమాత్రము సంబంధములేని మార్గాలలో జరుగుచున్నవి. ఆమాత్రముచేత ప్రపంచ పరిణామముల మనకు కావులేదనుకొనరాదు. బ్రిటిషు సామ్రాజ్యములోని వారెవ్వరు ప్రసంగించినను మనపేరు బహిరంగముగా నుచ్చరించినను నుచ్చరించకున్నను భారతభూమి మనసులో నుంచుకొనక ప్రసంగించుటకు వీలులేదు. ప్రసంగించుటలేదు. కాబట్టి మనము ప్రస్తుత మేమి చేయగలిగినను నేమి చేయలేకున్నను విషయము గ్రహించుట మాత్రము అత్యవసరము.

ఒట్టావాసభకు సంబంధించిన ప్రాతినిధ్య స్వభావపు చరిత్ర యించుక స్మరింపుము. ఈసభకు బీజాంకురము శ్రీ విక్టోరియా రాణి రాజ్యమేలుచున్నప్పుడు 1887 లో జూబిలీ జరిగినది. అప్పుడు స్వపరిపాలిత రాష్ట్రముల ముఖ్యమంత్రులు లండను నగరమున హాజరుండిరి. వారినొక సమావేశమున బ్రిటిషు ప్రభుత్వమువారు చేర్చిరి. వివిధరాష్ట్రముల విషయములలో కొన్ని యాలోచించిరి. అట్టి సమావేశములే యిదివరకు ముందు 1897, 1902, 1907, 1911 లో జరిగెను. అధివేశ సమావేశమని ఈ సమావేశములకు పేరుండెడిది. 1907 వ సంవత్సర ప్రాంతముల నాటికి అధివేశములు స్వతంత్ర ప్రకటనలు సంస్థలయి బ్రిటనుతో సమాన ప్రతిపత్తి కోరుచుండినవి. అందుచేత నాడి సమావేశమునకు ఇంపీరియల్ కాన్ఫరెన్సని పేరుపెట్టిరి. బ్రిటిషు పార్లమెంటుకు పరిపూర్ణమైన తుది యధికారము అన్నివిషయములలోను నున్నదని పురాణగ్రంథవశమును గావించినను అధివేశముల్లో సమావేశముల మూలకముగా తమ స్వేచ్ఛను చెల్లించుకొన జొచ్చెను. అంతవరకును ఈ సమావేశములలో కాలనీల కార్యదర్శి అధ్యక్షత వహించుచుండెను. అనాటినుండి బ్రిటిషు ముఖ్యమంత్రి అధ్యక్షత వహింప నారంభించెను. ఆనాటినుండి ఇంపీరియల్ కాన్ఫరెన్సు, బ్రిటిషు సామ్రాజ్యమునకు మంత్రాంగసభయని ప్రతీతి ప్రబలెను. అధ్యక్షుడు బ్రిటను ముఖ్యమంత్రి అతను హాజరు లేనప్పుడు కాలనీల కార్యదర్శి కనడా, ఆస్ట్రేలియా, కామన్వెల్తు, న్యూజిలండు, దక్షిణాఫ్రికాయూనియను న్యూఫౌండులాండుల ముఖ్యమంత్రులు సభ్యులు. 19-14-15

ల మహా సంగ్రామానంతరము వరకును వివిధము సాగినవి. సంగ్రామకాలమున క్రొత్త సమస్యలు బయలుదేరినవి. అదివరలో స్వరాజ్యమును పొందని సామ్రాజ్యాంతర్గత భాగముల సహకారము కావలసి వచ్చినది.

బ్రిటిషు దీవులును స్వపరిపాలితాధినివేశములును బహుకాలము సర్వసామ్రాజ్యాధికారము తమచే యనకొని ప్రవర్తించి యున్నందున భారత భూమివంటి యంకిత రాష్ట్రములలోను ఇతర ప్రాంతములందును గొప్ప యసంతృప్తి జనించి యుండినది కాబట్టి యుద్ధము సాగింపవలయునన్న వీనికొక కొంత గర్వము నుబ్బును పెంచగల విధాన మవసరమయ్యెను ఇంపీరియల్ కాన్ఫరెన్సు అప్పడికి చక్కగా పనికివచ్చినది. సామ్రాజ్యమునకు మకుటాధిపతి సార్వభౌముడు. వివిధ రాష్ట్రములలో పరిపాలకసంస్థ లెట్టివియేర్పడియున్నను స్వాతంత్ర్య పరిమాణమున నెట్టిభేదము లున్నను సార్వభౌమున కన్ని రాష్ట్రములును సమానములే అతనికి సలహాలిచ్చి సామ్రాజ్యపు సమిష్టి కార్యములను నెరవేర్చుట కెల్లరకును హక్కుగలదు. ఆ హక్కును సాధించుటకు ఇంపీరియల్ కాన్ఫరెన్సు తగిన యుపకరణము. ఇది నాడు బ్రిటిషు రాజకీయవేత్తలు కనిపట్టిన రాజనీతి, దీనిని పురస్కరించుకొని భారతభూమికి ఇతర స్వపరిపాలిత రాష్ట్రములతో సమాన ప్రతిపత్తి ఇంపీరియల్ కాన్ఫరెన్సులో కల్పించిరి. ఈ సూత్రము ఆధారముగానే తరువాత ఇంపీరియల్ డిఫెన్సు కమిటీలోను, లీగ్ ఆఫ్ నేషన్సు అనబడు నానా రాష్ట్ర సమితిలోను, లోకార్నో మున్నగు సమావేశములలోను స్వపరిపాలిత రాష్ట్రములతో సమానముగా భారతభూమికి ప్రాతినిధ్య మిచ్చుచున్నారు. కాని ఇందులోను గూడ వైశేష్యమున్నది ఇంపీరియల్ కాన్ఫరెన్సు సామ్రాజ్యమునకు మంత్రిమండలివంటిదని సిద్ధాంతము. కాబట్టి ప్రభుత్వముల ప్రతినిధులే అందుండదగినవారు. ఇతర రాష్ట్రములలో ప్రజాప్రభుత్వమున్నది. కాబట్టి అచ్చటి ప్రతినిధులు ప్రజాప్రతినిధులే యగుచున్నారు. మన భూమిలో ప్రజాప్రభుత్వము లేదు. నిరంకుశ ప్రభుత్వమే ఇంకను ప్రవాహమునం దున్నది. అందుచేత మన దేశప్రతినిధులు ఆయురోపియను లయినను భారతీయులైనను సెక్రటరీ ఆఫ్ స్టేటు గారును శ్రీనివాసశాస్త్రియైనను మన ప్రజల ప్రతినిధులుగారు నిరంకుశాధికారుల ప్రతినిధులు సిద్ధాంతమునకు మనకు సమానత్వ మిచ్చినను నిజమునకు [illegible] లేదు. మనమును పూర్ణస్వతంత్రులగు వరకును ఇంపీరియల్ కాన్ఫరెన్సులో మనకు కలుగు బడి నామకార్థము. ఇట్టి నామ మాత్రపు వ్యవహారము లున్నవి యగుటచేతనే ఇంపీరియల్ కాన్ఫరెన్సు తీర్మానములు బలవత్తరముగా అమలులో పెట్టబడరాదు. ఒక్కయుదాహరణమే చాలును. 1921 సంవత్సరపు సమావేశములో దక్షిణాఫ్రికాలోని భారతీయుల స్థితిగతులు విమర్శకువచ్చెను. మాంటేగు గారితో గూడ శ్రీనివాసశాస్త్రి, కచ్ ప్రభువు ఈ యిరువురును ప్రతినిధులుగా సంగీకృతులై యుండిరి. బ్రిటిషు సామ్రాజ్యములోని భిన్న రాష్ట్రములు తమ రాష్ట్రములో నుండతగిన ప్రజ లెవ్వరాయని నిర్ణయించుకొను నధికారము కలిగి యుండవలసినదే కాని ఇండియాభూమి బ్రిటిషు కామన్వెల్తుతో సమానప్రతిపత్తితో నంగీకరింపబడి కూడ బ్రిటిషుసామ్రాజ్యములోని యితర భాగములలో నివసించు భారతీయుల పౌరసత్వపుహక్కులు కొఱలబడుట యసంగతమని సర్వసభ్యులతో నైదుగురంగీకరించిరి దక్షిణాఫ్రికా యంగీకరింపలేదు నేటికిని అది నీటిమీద వ్రాతయే! దీనిసారాంశమేమి? ఇంపీరియల్ కాన్ఫరెన్సు మూలకముగా స్వపరిపాలిత రాష్ట్రములకు లాభముగలదు. వారు అంగీకరించినవి నెగ్గును వారంగీకరింపనివి మూలబడును. పరస్పర సమాధానములకు వారికి మంచి యవకాశమున్నది. తామంగీకరింపని విషయములలో స్వతంత్రముగా నడచుకొని వారు పని సాధించుకొనవచ్చును భారతభూమి స్వతంత్రమైనప్పుడు ఇతరభూములకు వలెనే మనకును ఈ ఇంపీరియలు కాన్ఫరెన్సు విధానము ఫలప్రదము కావచ్చును. అంతదనుక మన ప్రతినిధులీ సమావేశములలో వట్టియలంకార ప్రాయములుగా నుందురనుట నిజము మనలను కాదని బ్రిటిషుసామ్రాజ్యము లేదనుట యెరింగినచో పరిస్థితు లచిరకాలంబున మారగలవు

ప్రపంచములోని ప్రజల సంఖ్య 80 కోట్లు అందులో బ్రిటిషు సామ్రాజ్య ప్రజలు 45 కోట్లు బ్రిటిషు దీవులలోని సంఖ్య 4 కోట్ల ఎనుబది లక్షలు సంపూర్ణ స్వరాజ్యము పొందిన ఆధినివేశములలోని ప్రజలు 2 కోట్ల 30 లక్షలు. అనగా బ్రిటిషు దీవులలోను రమారమి ఆజాతి స్వపరిపాలిత రాష్ట్రములలోనుండు జనసంఖ్య 7 కోట్ల పదిలక్షలు భారతభూమి జనసంఖ్య 32 కోట్లు. [ఈ యంకెలన్నియు 1921 జనాభాని] లెక్కన యున్ని బ్రిటిషు సామ్రాజ్య భాగములలో నుండు జనసంఖ్య 7 కోట్లు ఇందులో తెల్లవాళ్ళు బహుతక్కువ సామ్రాజ్యమంతయును లీసికొనినను నూటనలుగురు మాత్రము తెల్లవారు నూటడెబ్బదిగురు భారతీయులు ఈ లెక్కనుబట్టి చూడగా బ్రిటిషు సామ్రాజ్యమని పేరుపెట్టుకొనిన ఈ సమ్మోహిని రాష్ట్రములో తెల్లవారికంటె మన మైదురెట్లెక్కువ ఇతరులకంటె నాలుగున్నర రెట్లెక్కువ [illegible] దక్షైన బలగళ్ళు మనమై యున్నందున బ్రిటిషు [illegible] మహాసామ్రాజ్యము లోకములో నాలుగవవంతు ప్రజలతో కూడుకొనిన దని చెప్పుకొనగలుగుచున్నారు. భారతభూమిని తీసివేసినచో బ్రిటిషు సామ్రాజ్యస్థానము జనసంఖ్యను బట్టి చూచిన లోకములోని పదునాల్గవ వంతు ప్రజలకు మాత్రము చెందినదయి పోవును. కన్నులు తెరవని చీనాసామ్రాజ్యము బ్రిటిషు సామ్రాజ్యపు మూడు రెట్లగును. రష్యా, అమెరికా, జర్మనీలు రమారమి బ్రిటిషు సామ్రాజ్యము తో సరిసమానములై పోవును. వ్యాపారములు, సుంకములు. వలసలు ప్రజల సంఘమునకు సంబంధించిన వ్యవహారములు. ఏమాత్రము సరిసమానమగు బుద్ధికౌశల్యము గల ప్రజాసమూహములయినను, బలవత్తమ నిరోధము లేని [illegible] విషయములలో తమ సంఖ్యను బట్టి పలుకుబడి [illegible] సూత్రము కలిగి కలవారగుదురు. ఈ విషయమును బ్రిటిషు సామ్రాజ్యాధికారులు మరవరాదు. బ్రిటిషు సామ్రాజ్యములోని ఇతర ప్రాంతప్రజలు మరవరాదు. భారత భూమిలోని ప్రజలగు మనము మరువరాదు. అవకాశములు లేక మనమెంత తగ్గియున్నను బుద్ధికౌశలమున భారతభూమి తమకు తగ్గిపోవునని బ్రిటిషు వారిలో నెవ్వరును ననజాలరు.

ఇట్టి పరిస్థితులలో ఒట్టావా సమావేశమును బ్రిటిషు సామ్రాజ్యమురవముగ జరుపుచు మనకు కనిష్ఠస్థానమిచ్చుట బలవత్తమ నిరోధ పద్ధతి యనుటకు సందియమేలేదు. అస్వాభావికమగుట సువ్యక్తము ఫలము కృత్రిమమగునగుటకే జ్యోతిశాస్త్ర పఠనము నవసరముగాదు. ఇతర దృక్పథములనుండి విమర్శ ముందునకు జేయుందగు.

(ఆంధ్ర)

సంస్థానములు—ఫెడరేషన్

డేవిడ్సన్ కమిటీ నివేదిక

ఫెడరల్ ప్రభుత్వమునకు కోటిరూపాయలు క్రొత్త వ్యయము తగులును

ఒక్కొక్క సంస్థానముతో క్రొత్త ఒడంబడికలు చేసికొనవలయును

—:o:—

ఆర్థిక విషయములందు సంస్థానములకును ఫెడరలు ప్రభుత్వమువారికిని యుండవలసిన పరస్పర సంబంధముల విషయమై విచారణసలిపి సూచనల నొసగ నియమింపబడిన రౌండుటేబిలు మహాసభ ఉపసంఘమువారి నివేదిక ఇంగ్లండునందును, భారత దేశమునందును ప్రకటింపబడినది.

విచార కాంశములు

ఆర్థిక విషయములందు ఇండియా ప్రభుత్వమువారికిని సంస్థానములకున్న పరస్పర సంబంధములు ఫెడరేషను ..., ...మున కెంతవరకు అడ్డుకలుగ జేయుచున్నవను విషయమై ... శీలన మొనర్చుటకు ఈ విచారణసంఘము నియమింపబడి... అన్ని రాష్ట్రములవారు ఒక పద్ధతి ననుసరించి ఫెడరలు ప్రభుత్వపు ఆదాయమునకు తమ ఆదాయములలో కొంత భాగమును వదలుకొనవలయునని ప్రధాన మంత్రిగారీ విషయమై సూచన గావించియుండిరి. కాని భారత దేశమున ఈ సమస్య గొప్ప చిక్కులతో కూడియున్నది. కొన్ని సంస్థానముల వారు ఇండియా ప్రభుత్వమువారికి నిర్ణీత మొత్తమును ప్రతి సంవత్సరము కప్పముగ చెల్లించుచున్నారు ఫెడరలు ప్రభుత్వమునకు న్యాయముగ ...రవలసిన పన్నులు మరికొన్ని సంస్థానములయందు విధింపబడుటలేదు. ఫెడరలు ప్రభుత్వ పరిపాలనమునకు లోబడి యుండవలసిన పోస్టు టెలిగ్రాఫు కరెన్సీ మున్నగు విషయములందు కొన్ని సంస్థానములకు స్వతంత్ర హక్కులున్నవి. ఈ కప్పములు, మినహాయింపులు, స్వతంత్ర హక్కులు ఏర్పడిన విధమును పరిశీలించి వీటిని అంతమొందించుటకై సంస్థానాధీశులతో రాయబారములను జరుపవలసి వచ్చెను. ఈ కారణమువల్ల ఈ కమిటీవారు భారతదేశమున పర్యటన మొనర్చుటయే కాక ప్రాత రికార్డులనుకూడ పరిశోధింపవలసి వచ్చెను. కమిటీవారు పదవేల మైళ్లు తిరిగి నానా సంస్థానాధీశులతోను లేక వారి మంత్రులతోను సంభాషణలు జరిపిరి. ఇంగ్లండులో మే నెలలో ఈ నివేదిక వ్రాయబడినది.

సంస్థానాధీశులకు బ్రిటిషు ప్రభుత్వము వారికి ఏర్పడియున్న ఒడంబడికలు

సంస్థానాధీశులకును బ్రిటిషు ప్రభుత్వము వారికిని ఏర్పడియున్న ఒడంబడికల విషయమునకు సంబంధించిన చరిత్ర నివేదిక రెండవ అధ్యాయమున వ్రాయబడినది. సంస్థానముల యందు అరాజకము నిర్బంధము ప్రబలియున్న సమయములందు బ్రిటిషు ప్రభుత్వమువారు శాంతి గలుగజేసికొని శాంతిని స్థాపించి మరల అల్లరులు జరుగకుండుటకు కొన్ని కట్టుదిట్టములను గావించిరి. కాని భారతదేశము ఫెడరేషను ఏర్పడవలయునను అభిప్రాయము ఉదయించుటకు పూర్వమే పెక్కు సంస్థానములు రైల్వేలు, కరెన్సీ, పోస్టు, టెలిగ్రాఫు మున్నగు శాఖల పరిపాలనమును పూర్తిగ ఇండియా ప్రభుత్వము వారికి వదలివేసిరి. ఇండియా ప్రభుత్వమువారి పరిపాలనమునకు లోబడిన శాఖలు సంస్థానములయందుకూడ ఇండియా ప్రభుత్వమువారి అధికారములకు పేర్కొనదగిన మినహాయింపులులేక యున్నవి కాని ఈ విషయములందు ప్రభుత్వమువారి విధానమును విమర్శించుటకుగాని మార్పు ప్రయత్నించుటకుగాని సంస్థానములు వారికి వీలులేని స్థితి ఏర్పడియున్నవి. కావున ఈలోపమును తొలగించి కేంద్రశాఖల పరిపాలనా విధానమును నిర్ణయించు విషయమున సంస్థానాధీశుల ప్రతినిధులకుకూడ కొంత జోక్యమును కలుగజేయుట అవసరము.

... అన్ని సంస్థానముల పట్ల సమానముగ అనువర్తింపజేయు పద్ధతిని సూచించుట అసాధ్యమని కమిటీవారు విచారణ ప్రారంభమునందే గుర్తెరిగిరి. ఒక్కొక్క సంస్థానమును ప్రత్యేకముగ తీసికొని అన్ని విషయములను పరిశీలించి ప్రత్యేక ఒడంబడిక గావించుకొనుట అవసరము. ఒక్కొక్క సంస్థానము ఇప్పుడు చెల్లించుచున్న కప్పమును వారిపేరట జమ పెట్టి, ఇప్పుడు అనుభవించుచున్న ప్రత్యేక సౌకర్యములకును హక్కులకును కొంత మొత్తమును ఖర్చువ్రాసి, బాకీ నిలువలను తేల్చుట అవసరము.

కప్పములు

పెక్కు సంస్థానములు కేంద్ర ప్రభుత్వమునకు కప్పములు చెల్లించుచున్నవి. కావున ఫెడరేషను ఏర్పడినచో కప్పములపద్ధతి అంతమొందవలయునని ఫెడరలు స్ట్రక్చరు కమిటీ అధికారసంఘమువారు అభిప్రాయ మొసగియున్నారు. బ్రిటిషు ఇండియా రాష్ట్రములు ఫెడరలు ప్రభుత్వమువారి కివ్వవలసిన కప్పములను రద్దుచేయునప్పుడు సంస్థానములు చెల్లింపవలసిన కప్పములను కూడ రద్దుచేయవలయుననియు, ప్రస్తుతము రాష్ట్రములు చెల్లించుచున్న కప్పము రాష్ట్రపు ఆదాయములో ౫ వంతుకన్న అధికముగనున్న ఆ అదనపు మొత్తమును తక్షణమే తగ్గించవలయునని ఈ ఉపసంఘమువారు సూచించియున్నారు. కాని ఈ వాదమును ఈ విచారణ సంఘమువారు అంగీకరించుటలేదు. ... బ్రిటిషు ఇండియా రాష్ట్రములు చెల్లించు కప్పములు రద్దుచేయబడినచో సంస్థానములు చెల్లింపవలసిన కప్పములుకూడ రద్దుచేయుట న్యాయమని వీరు అంగీకరించుచున్నారు. పన్నుల భారము అన్ని రాష్ట్రముల మీదను సమానముగ విభజింపబడవలయునను సూత్రము ననుసరించి వీరీ సూచన గావించుచున్నారు. ఒక సంస్థానపు కప్పము సంస్థానపు మొత్తము ఆదాయములో ౫ వ వంతుకన్న అధికముగనున్నచో ఆ అదనపు మొత్తమును తక్షణమే రద్దుచేయవలయునను సూచనను వీరు ఆమోదించుచున్నారు. ఇతర కప్పములలో (౧) ప్రత్యేక కారణములవలనగాను విధింపబడిన కప్పములు (౨) ఒక సంస్థానము మరియొక సంస్థానమున కివ్వవలసిన కప్పములు ప్రభుత్వమునకు అప్పగించుటచే చెల్లింపబడుచున్న కప్పములు తప్ప మిగత కప్పములను క్రమముగ రద్దుచేయవలయుననియు వీరు సూచించుచున్నారు. రెండవతరగతికి చెందిన కప్పములలో కేంద్ర ప్రభుత్వమువారు ఈ కప్పములను వదలుకొనవలయుననియు ప్రథమమున ఏ సంస్థానమునకీ కప్పము చెల్లింపబడుచుండెనో ఇప్పుడుకూడ ఆ సంస్థానమునకే ఈ కప్పము నొసగబడవలయుననియు సూచింపబడినది. అయినను కప్పములు చెల్లించుపద్ధతి సమానముగ హక్కుగల ఫెడరేషను నడుపదగిన విషయము కాదు. కావున క్రమముగ ౨౦ సంవత్సరములలో అన్ని కప్పములు రద్దగునట్లు ఏర్పాటులు గావించుట ఉచితము. సంస్థానపు ఆదాయములో, మొత్తపు ఆదాయమునందు ౫ వ వంతుకన్న ఎక్కువ భాగము చెల్లింపబడు కప్పమును రద్దుచేసిన సంవత్సరమునకు ౧౧ లక్షల రూప్యములు ముదరా ఇవ్వవలసి వచ్చును, కప్పము లన్నియు రద్దుచేయబడినచో ౭౪ లక్షల రూప్యములు వదలుకొనవలసి వచ్చును. ఈ కప్పములు సామ్రాజ్యాధికారమున కివ్వబడుచున్నవి. అంత మాత్రమున కీ మొత్తము ఫెడరలు ప్రభుత్వము వారికి చేరునని చెప్పుటకు వీలులేదు. కాని సామ్రాజ్యాధికారులు ఈ మొత్తములు ఫెడరలు ప్రభుత్వమువారి పర మొనర్చెదరనియు, ఈ ఏర్పాటునకు సంస్థానాధీశులు ఆక్షేపించుట ఉచితము కాదనియు విచారణ సంఘమువారు అభిప్రాయము తెలుపుచున్నారు

దత్త మండలములు

సంస్థానములను సంరక్షించుటకై సేనను ఏర్పరచి, సంస్థానమునందు ఆ సేన నుంచుటకై కొంతమంది సంస్థానాధీశులు తమ రాజ్యమునందు కొన్ని మండలములను ప్రభుత్వమువారికి ఇచ్చి ఒడంబడిక ఏర్పరచుకొనిరి. హైదరాబాదు, బరోడా, గ్వాలియరు, ఇండోరు, సాంగ్లీ సంస్థానములకును ఈస్టు ఇండియా కంపెనీవారికిని ఇట్టి ఒడంబడికలు ఏర్పడియున్నవి. ఫెడరేషను ఏర్పడునప్పుడు ఈ ఒడంబడికలను రద్దుచేసి మండలములు దత్తతచేయబడిన సంస్థానముల కొంత మొత్తమును జమపెట్టవలయునని ఈసంఘమువారు సూచించుచున్నారు. ఏలననగా, కొన్ని సంస్థానములు కప్పమునకు మారుగ కొంత ప్రదేశమును కొసగినవి. కప్పములు రద్దగునప్పుడు ఈ తరగతికి చేరిన సంస్థానములకు కొంత పరిహార మొసగుట అవసరము. ఒడంబడిక ఏర్పడినకాలమునను, ప్రభుత్వమువారి కివ్వబడిన మండలములపై వచ్చుచున్న సంవత్సరపు ఆదాయమును ఆధారముగ జేకొని క్రింద సూచింపబడిన మొత్తములను పరిహారముగ విచారణ సంఘమువారు నిర్ణయించిరి.

బరోడా—౨౨ లక్షల ౭౦ వేలు
గ్వాలియరు—౧౧ లక్షల ౭౯ వేలు
ఇండోరు—౧ లక్ష ౧౧ వేలు
సాంగ్లీ—౧ లక్ష ౧౧ వేలు

ఇకమీదకూడ మిలిటరి ... బాధ్యత కేంద్ర ప్రభుత్వమువారే వహింపవలయునని హైదరాబాదు సంస్థానమువారు కోరుటచే ఈ సంస్థానమునకు పరిహారపు మొత్తము సూచింపబడలేదు.

ఇతర విధములగు పరిహారములు

ఇతర విధములగు పరిహారములను కొంతమంది సంస్థానాధీశులు కోరిరి. కొన్ని సంస్థానములందు చక్కని సేనయున్నది. సంస్థాన సంరక్షణమునకును, అవసరమైనచో కేంద్ర ప్రభుత్వమునకు తోడ్పడుటకును ఈసేన ఉపయోగపడుచున్నది. కాని సేనకొరకు కొంత మొత్తమును జమకట్టుటకు వీలులేదు. ఫెడరేషను ఏర్పడినపిమ్మట ఈ విషయమై ఆలోచన చేయవచ్చును:

రైల్వేలయొక్కయు మిలిటరి శాఖయొక్కయు ఉపయోగార్థమై సంస్థానములవారొసంగిన భూములకు పరిహారము కోరబడినది. ఈవిషయమై సంస్థానములవారి కోరికను అంగీకరించుట అవసరము. ఈ ప్రదేశములపై సంస్థానముల వారు మునిసిపలుపన్నులు విధింపవచ్చుననియు సంస్థానములయందు పనిచేయు రైల్వే ఉద్యోగులవద్దనుండి ఆదాయపు పన్ను వసూలు చేయవచ్చుననియు కమిటీవారు సూచించుచున్నారు సంస్థానములయందు రైల్వేలు మున్నగు కేంద్రశాఖల విధానముపై ... వారికి గల అధికారము... సంస్థానముల ఉపయోగార్థమే వ్యయపరచబడవలయునను సూత్రమును అంగీకరించుట అవసరము.

ఉప్పుపన్ను

భారతదేశపు ఉప్పు ఉత్పత్తి మిగుల విస్తారమైనది. ఈ ఉప్పువల్ల ప్రభుత్వమునకు అధికముగ ఆదాయము వచ్చుచున్నది ఫెడరలు ప్రభుత్వమేర్పడినచో సంవత్సరమునకు ఒక్క ఉప్పు అమ్మకమున ౪౦ లక్షల పౌనుల ఆదాయము ఏర్పడును. అనగా మొత్తపు ఆదాయము నూటిలో ౭ ౻ వంతు ఉప్పువల్ల కలుగును. ఒక కథియవారు, కచ్ఛ ప్రదేశములందు తప్ప మిగత భారతదేశమునందంతయు ఉప్పు తయారుచేయు అధికారము ప్రభుత్వము వారికే యున్నది. ౭౦ సంవత్సరముల క్రితము వివిధ సంస్థానములతో ఒడంబడికలను గావించుకొని ఇండియా ప్రభుత్వము వారీ హక్కును పొందిరి. ఈ ఒడంబడికలయందు ఏమార్పు జరుగకూడదని వీరు సూచించుచున్నారు. విదేశములనుండి ఇంకను సంవత్సరమునకు ౪౦౦౦౦౦ టన్నుల ఉప్పు దిగుమతి చేయబడుచున్నది. ఈ దిగుమతులను తగ్గించుటకు ప్రభుత్వమువారు ... హక్కుగాను సంస్థానముల కిచ్చుచున్న పరిహారములను తగ్గించుటకును, ఫెడరలు ప్రభుత్వమువారు ముందుగనే ప్రయత్నింపవచ్చును. కాని కథియవారు కచ్ఛప్రదేశముల నుండి మాత్రము ఉప్పు ఉత్పత్తి అధికముగ ఏర్పడిన ఫెడరలు ప్రభుత్వమువారే ఉప్పుపన్ను వసూలు చేయుటకు తగు ఒడంబడిక చేర్పరచుకొనుట అవసరము.

ఉప్పుపన్నుక్రింద న్యాయముగ రావలసిన మొత్తము లో సంస్థానాధీశులతో కుదుర్చుకొనిన ఒడంబడికలవల్ల ౪౦౫౦౦౦ రూప్యములు ప్రభుత్వమువారి కిచ్చుటలేదు. కథియవారు కచ్ఛప్రదేశములందు ఫెడరలు ప్రభుత్వమువారు ఉప్పుపన్ను వసూలుచేసిన ఈ మొత్తములో ౭౦ వేల పౌనులు తగ్గును.

రేవులు సుంకములు

సంస్థానములకు వివిధ రేవులయందున్న హక్కులతో సంస్థాన నిర్మాణమును సమన్వయమొనర్చుట మిగుల కష్టమగు విషయము ౧౯౩౦-౩౧ సంవత్సరమున ౪౭ కోట్ల ౨౪ లక్షల రూప్యముల విలువగల సరుకులు భారతదేశమున దిగుమతి చేయబడెను. ఈ మొత్తములో సంస్థానములకు చేరిన రేవులయందు దిగుమతైన సరుకుల విలువ ౧౮౫ లక్షలు. ఈ సంవత్సరమున సంస్థానములు ౨౪౦ లక్షల ౭౮ వేలరూప్యములు సుంకములు వసూలుచేసిరి గాని కథియవారు రాష్ట్రముల సమీపమున బ్రిటిషు ప్రభుత్వమువారు వీరగం అడ్డు ఏర్పడుటచే ఈ మొత్తములో ౧౨౨ లక్షల ౭౫ వేలు బ్రిటిషు ప్రభుత్వమువారికి చెందినది. కావున మొత్తముమీద సుంకములవలన కలిగిన ఆదాయములో నూటికి ౪ మాత్రమే సంస్థానములకు చేరినది. కాని ఈమొత్తమున కాశ్మీరు మున్నగు రాష్ట్రములకొసగబడిన ప్రత్యేక సౌకర్యముల లెక్క చేర్చబడలేదు. మొత్తముమీద సుంకములవల్ల న్యాయముగ ప్రభుత్వమునకు రావలసిన ఆదాయములో సంస్థానములు ౧౧ లక్షలు

చి...వేలు చెల్లింపబడవు. సుంకములు వసూలుచేయుచున్నట్టి సంస్థానముల ఫెడరలు ప్రభుత్వమువారెంత మొత్తము పరిహారముగ నివ్వవలయునో నిర్ణయించుట మిక్కిలి కష్టమైన కార్యమయినను కొచ్చిను రేవు విషయమై ప్రభుత్వమువారు తిరువాన్కూరు కొచ్చిను సంస్థానములతో వెంటనే రాయబారములు జరుపుట అవసరమని కమిటీవారి అభిప్రాయమై యున్నది. బొంబాయి కొలంబో రేవుల నన్నిటికన్న కొచ్చిన్ రేవే పెద్దరేవు. ఫెడరేషను ఏర్పడునంత వచ్చుచున్న దీనిపైని రేవుపై తిరువాన్కూరు సంస్థానము లకు గల హక్కులను కేంద్ర ప్రభుత్వమువారు కొనవలయును. కాని ఇతర రేవుల విషయ మిట్టిదికాదు. ఫెడరలు ప్రభుత్వమునకు చేరిన రాష్ట్రములు సుంకములను వసూలుచేయుట విడిచిపెట్టవలసినను, ఆహక్కులను వదలుకొనుటకు ఫెడరలు రాష్ట్రములకు ఇష్టము లేనప్పుడు ఆయా రేవుల విషయమై రాజీపడుట అవసరము. వీరగాం ఒడంబడికలో ఫెడరలు ప్రభుత్వమువారు ప్రత్యేకముగ ఒక అర్థమును ఏర్పరచిన సుంకములను వసూలుచేయుటకు విశేష అధికారమును పొందు కొనజాలరు. కావున ఫెడరలు ప్రభుత్వపు ఆదాయములకు భంగము కలుగనివిధముగ సుంకముల వల్ల సంస్థానములకు కలుగుచున్న ఆదాయమునకు లోటు కలుగకుండు విషయమున రాజీ పడుచుకొనుట లాభకరము.

పోస్టు టెలిగ్రాఫులు

పోస్టు టెలిగ్రాఫులవిషయమై కొన్ని సంస్థానములకు ప్రత్యేక సౌకర్యములు నొసగబడియున్నవి. ఆ సౌకర్యములను రద్దుచేయుటకు పరిహారమును నిర్ణయించుట కష్టము. కావున ఇప్పుడు ఇండియా ప్రభుత్వమువారు అవలంబించుచున్న విధానమునే ఫెడరలు ప్రభుత్వమువారు అవలంబింపవలయునని కమిటీవారు సూచించుచున్నారు. కొన్ని సంస్థానములను ప్రభుత్వమువారు అవలంబింపవలయునని కమిటీవారు సూచించుచున్నారు. కొన్ని సంస్థానములకు ప్రభుత్వమువారు ఉచితముగ స్టాంపుల నిచ్చుచున్నారు. ఉచితముగ వారి జాబులను బట్వాడాచేయుచున్నారు. ఈలెక్కను ఏయే సంస్థానముపై ఎంత మొత్తము వ్యయమగుచున్నదో ఆ మొత్తమును సంస్థానముపై ఖర్చు వ్రాయుట అవసరము. ఈవిధముగ అన్ని సంస్థానములమీదను కలసి యేటా ౧౨-౨౦-౦ల ఖర్చు వ్రాయవలసియున్నది.

కరెన్సీ

నాణ్యములను నోట్లను వేయు హక్కు కొన్ని సంస్థానములకున్నది. నాణ్యములను వేయుహక్కు సంస్థానములకుండగూడదని కమిటీవారి అభిప్రాయమై యున్నది. ఇప్పుడు ౨౦ సంస్థానములకు మాత్రమే ఇట్టి అధికార మున్నది. కాని వారు స్వల్పముగ విలువగల నాణ్యములనే తయారుచేయుచున్నారు. ఈ నాణ్యములు కూడ చెలామణికి ఉపయోగింపబడుటలేదు. సంస్థానగౌరవమునకు చిహ్నముగా నుండెను. కాని హైద్రాబాదు సంస్థానపు సొంతనాణ్యముల చెలామణీ విరివిగ జరుగుచున్నది. అంతేకాక ౯ కోట్లరూప్యముల సొంతకరెన్సీ నోట్లు చెలామణియందున్నవి. ఇందువలన నైజాము హైదరాబాదు సంస్థానముపై 17 లక్షల ఖర్చు వ్రాయుట ఉచితము. ఇతర సంస్థానములవారు నాణ్యములను వేయుటకూడదనియు, కేవలము తమ్మవసరమునుబట్టి ఉపయోగించుకొనుటకు విలువ నాణ్యములను మాత్రమే తయారు చేసికొనవచ్చునని ఒడంబడికల నేర్పరుచుకొనుట ఉచితము.

ఇతరవిధములగు సుంకములు

కొన్ని సంస్థానములవారు ఇతర రాష్ట్రములనుండి తమ రాష్ట్రమునకు వచ్చుసరకులపై సుంకము విధించుచున్నారు. కొన్ని సంస్థానములకు ఆ సుంకములవల్ల గొప్ప ఆదాయము ఏర్పడుచున్నది. వీటిని రద్దుచేయుట కష్టము. ... ... ఇతర రాష్ట్రముల వ్యాపారమునకు ... ... సిఫార్సుచేయుచున్నాము.

ప్రస్తుతము సుంకముల ... ... కొన్ని సౌకర్యములు ఇవ్వబడుచున్నవి. ... ... విదేశములనుండి ... ... కమిటీవారు సలహా నిచ్చుచున్నారు. ... ... విదేశములనుండి దిగివచ్చినచో వీరు ఎట్టి సుంకమును చెల్లింపనక్కరలేదు. ఈ సౌకర్యము ... ... సౌకర్యము నొసగవలెనని కమిటీవారు సూచించుచున్నారు.

ఫెడరేషనుకు చేరినచో శిఫార్సులు వర్తించును

... ... శిఫార్సులన్నియు కూడ సంస్థానములు ... ... దర్బారులలో నొకటిరెండు యీసంస్థానముల విషయమును మేము విచారింప నియోజితులమైతిమి. అంతేగాని బ్రిటిషు ఇండియాగాని సంస్థానములుగాని ఒకరిపైనొకరు లెక్కలు రాబట్టుకొనుటకు మా శిఫార్సులు ప్రయోజనకారులు గావు. ప్రస్తుత ప్రభుత్వ పరిస్థితులలో నవి చెల్లుబడికావు. ఫెడరేషను నకు మాత్రమే అవి వర్తించునని గట్టిగా చెప్పవలసియున్నది. ఫెడరేషనునకు చేరు ఆదాయవిషయమునే మేము లెక్కలో దీసికొంటిమి.

ఫెడరేషన్ ఆవశ్యకత

ఫెడరేషన్ కొఱకు నిర్బంధము నుపయోగింపజాలము గాని, హిందూదేశపు అభ్యుదయమున ఫెడరేషను తప్పని సరియని మాత్రము గుర్తింపక తప్పదు.

సంస్థానములు బ్రిటిషు ఇండియాకన్న భిన్నములుగా నుండుటయేగాక వానిలో తాము వేర్వేరు అవస్థల గల్గియున్నవి. కొన్ని సంస్థానములు ద్రవ్యరూపముగా కప్పమిచ్చుచున్నవి. కొన్ని యివ్వుటలేదు. కొన్ని సంస్థానములు ఇండియా ప్రభుత్వమునకున్నవి. కొన్నిటినుండి మినహాయింపు పడె యున్నవి. ఈ కప్పములనుగూర్చి మేమిదివఱకే సిఫార్సు గావించియున్నాము. కప్పములను నెమ్మదిగా తగ్గించుకొను మంజూరు యీయవలసియున్నది. ఆక్షేత్రభూములకు ... ... యున్న సంస్థానములకు ప్రతిఫలము నొసగవలసి యున్నది. ఆభూములకు ... రొక్కపు కప్పమును వంటిదేనని మా భావము. ఈ రెండు విషయములు సంస్థానములను జమకట్టవలసి యును. కాని చాలా సంస్థానములు కప్పము లిచ్చుటలేదు. ఇచ్చు వానిలోనైనను కొన్నిటికి భారమైన మొత్తము, కొన్నిటికి తేలికయునై యున్నది.

మినహాయింపుల విషయములో కొన్ని సంస్థానములు ఒడంబడిక హక్కులవలన రేవుసుంకములుగాగాని, ఉప్పు పన్నుగాగాని కేంద్ర ప్రభుత్వమున కేమియు చెల్లించుటలేదు. కొన్ని చెల్లించుచున్నవి. కొన్ని సంస్థానములు చిల్లర సౌకర్యములను కొన్నింటిని ప్రత్యేకముగా గల్గియున్నవి. కావున సంస్థానములలోనే లాభాలాభములు సౌకర్య అసౌకర్యములు సమముగా విభజింపబడియుండలేదు.

సంస్థానములవలన వచ్చు రొక్కము అవి ఆచ్చుకొనక తప్పించుకొనుచున్న మినహాయింపులు మొత్తము కింద యెట్లు తెలిసికొనవలెననుటయే బ్రిటిషు ఇండియాకు ప్రధానవిషయము. సంస్థానములలో నవి యెట్లు విభజితములగునో వాటికి పట్టదు. కాని సంస్థానములు ఫెడరేషనులో ఒక టొకటిగా చేరుచుగావున ఒక్కొక్కదాని లెక్క జమాఖర్చును పరిశీలించి నిల్వ తేల్చవచ్చును. ఒకదాని జమ యింకొకదాని ఖర్చు సరిదిద్దరాదు. కాని సంస్థానములన్నిగూడ యీ జమాఖర్చులు సరిగా పాటించునన్న తలచుట పొరబాటు. కొన్ని సంస్థానములు ఇచ్చుకొనవలసినదే గాని పుచ్చుకోవలసినది లేక ... ... అప్పుడవి ఫెడరేషనులో జేరుటకిచ్చగింపక పోవచ్చును. ఉన్న హక్కులు పోగొట్టుకొనుట కెవరొప్పుకొందురు? ఈచిక్కులకు కారణములు చరిత్రగ్రస్తములు. వాటిని సరిదిద్దజాలము. న్యాయముజూచి సమత్వముగ వాటిని చిక్కులయిన ఫెడరేషన్ కుదురుట కష్టముగును.

... సంస్థానములు కప్పములను ముజరాయిచ్చుచున్నవి ... ... మినహాయింపులను ... ... మేము చెప్పుటలేదు. కావున ఒక్కొక్క సంస్థానమునకు ఫెడరల్ ప్రభుత్వమునకు మినహాయింపు లెక్క ... ... మొత్తమును కప్పపుబాకీయుతో సంధించుచూ ... ... సంవత్సరములలోనే ముజరాయిచ్చు ... ... శిఫార్సు గావించుచున్నాము. ... ... ఫెడరేషను ... ... ముజరా యిచ్చివేయవలయును. ... ... లక్షల ... ... లెక్క ... ...

శిఫార్సులవలన ఫెడరలు ఆయవ్యయములకు నష్టము

మా శిఫార్సుల వలన ఫెడరల్ బడ్జెటునకు యేయే నష్టములగునో విశదముగా చూపవలసి యున్నది. రొక్కపు కప్పములు సాంతమును ఫెడరల్ ప్రభుత్వము వశముచేయునప్పటికీయు నకొంతవరకు అప్పటికిని యవి మెల్లగా తగ్గుచు పూర్తిగా నశించిపోగలవు. కాని దత్తభూముల విషయమై ఫెడరల్ ప్రభుత్వము యొక్కువగా చెల్లింపవలసి వచ్చును. అంతేగాక ఫెడరల్ ఆదాయములలో మినహాయింపు చిక్కొన్ని సంస్థానములు కష్టమైనా అనుభవించుచున్నవి. రొక్కమునకుగూడ అధికాటికి వదలుకొనుటకు సుఖముగా లేదు మా లెక్క ప్రకారము సంస్థానములు రొక్కముగా చెల్లించు మొత్తములు ౭౪ లక్షల రూప్యములు. ఇంతేగాక ... లక్షలు సౌకర్యముల కొఱకై యున్నవి. వీటిని త్రోసివేయుచో ... లక్షలో యగును. ఈ లెక్కలో మేము సంస్థానముల నిక్షేప యోగము ... క్కగట్టలేదు. వెంటనే తగ్గించవలయునని మేము శిఫార్సు చేసిన ౧౨-౨ లక్షలను త్రోసిచేసినయెడల మొత్తమును తేల్చినాము రాష్ట్రములకు రాబడి పన్నును విశేషించి యిచ్చుపద్ధతికి రొక్కపు కప్పములను తగ్గించుమ రావలయును. సంస్థానములకు మినహాయింపుల తాలూకు యేమాత్రము మిగిలియున్నను, కప్పములు పూర్తిగా కొట్టివేయబడవు. కాని కొన్ని సంస్థానములు ఫెడరేషనులో చేరుటవలన, కప్పములు తగ్గు ముఖముగ కొంతవరకు దత్తభూముల తాలూకు ద్రవ్యమును పుచ్చుకొన వలసియుండును. ఇవి ప్రారంభమున సుమారు ౩౪ లక్షలుగావచ్చును.

కాని కొన్ని సంస్థానములు ఫెడరేషనున కేవిధముగా నాదాయము నొసగకయే తమకున్న మినహాయింపు లాభమును పొందుచుండ గలరు. మా శిఫార్సులవలన ఫెడరల్ ప్రభుత్వమునకు క్రొత్తవ్యయము తగులును, ఇది సుమారు రెండు కోట్ల రూపాయలు గావచ్చును. మినహాయింపు అనుభవించు సంస్థానమునకు కప్పపు ముజరా లుండవు. మేము మినహాయింపుల విషయమై జేసిన శిఫార్సులను అంగీకరించుచో ఫెడరల్ ప్రభుత్వమున కీ వ్యయభారము కొంత తగ్గగలదు.

ఒకేమాదిరిగా అన్ని సంస్థానములను విభజించుట సాధ్యముగాదని రౌండుటేబిలు సభవారే గుర్తించియుండిరి. ౨౦ లక్షల నాడక కప్పములను కట్టివేయవలెననియే వారు సూచించిరి. దత్తభూములకై కొంతకొంతయియవలసి యుండునని గూడ వారూహించియుండిరి. సంస్థానములును ఫెడరేషను లో చేరును గాన, ఫెడరల్ ప్రభుత్వపు యీవ్యయమును అనిగూడ పంచుకొనునవే అగుచున్నవి. అంతేగాక వ్యయమెక్కువైన రాష్ట్రములకు ఫెడరల్ ప్రభుత్వము చేయు సాయములో సంస్థానములును భాగస్థులగుచున్నవి మినహాయింపు అనుభవించుచున్న సంస్థానములును వ్యయమెక్కువగాగల రాష్ట్రముల తరగతికి జేరును.

ముగింపు

కాని యెన్ని తగ్గింపులు చేసినను బ్రిటిషు ఇండియాకు కొంత నష్టము తగులవచ్చును. అప్పటికిని సంస్థానముల ప్రవేశమును కేవలము డబ్బుతో తూచి త్రోసివేయరాదు. డబ్బు ముఖ్యముగాదని చెప్పుటలేదు. ఇతర కారణములును ప్రధానములుగలవు. వీటి నూహించుకొనియే మా శిఫార్సులు ఇరుపక్షములకును అంగీకార్యములగునని యెంచుచున్నాము.

గయాజిల్లాలో పురాతన నాణెములు దొరకుట

అలెగ్జాండరు కాలమునాటివి

గయాజిల్లా జహానాబాదు సబ్ డివిజనులోని ఘోసీ గ్రామములో నొక పొలమునందు ౯౪ పురాతననాణెములు దొరకినవి. అవి చతురస్రములుగానున్నవి. వానిపై అనేక విధములైన బొమ్మలున్నవి. అలెగ్జాండరు దండయాత్రకు పూర్వముననో, తరువాతనో ఈ నాణెములు చెలామణిలోనుండి యుండవలెనని పురాతన వస్తుపరిశోధన విభాగమువారు తెలిపినారు.

ఈ ౯౪ వెండినాణెములు గాక యిత్తడివసిల మణియొకటియు, పెద్దరాతి యొకటియు దొరకినవి. కొన్ని నాణెములను ఈరెంటిని భూస్వాములు తీసికొనినారు. తక్కిన నాణెములు యింకను గ్రామస్థులవద్దనే యున్నవి.

ఈనాణెములు కర్షపణాలనియు ధరణాలనియు పిలువబడుచున్నవి.

ఈనాణెములన్ని రాతికూజాయందు, రాతిపైను చాల ప్రశస్తమైన పనితనమును ప్రకటించుచున్నవి. కాని యీకూజా గ్రామస్థులచే పగులగొట్టి పారవేయబడెను.

జె. ఎమ్. సేనుగుప్తగారికి మరల చాల జబ్బుగానుండుట

అపెండిసిటీసువ్యాధి కలిగినదని డాక్టరులు తలంచుచుండుట

జలాలపూరు జయిలులో జె. ఎం. సేనుగుప్త గారికి రక్తపుపోటు మరల చాల అధికమైనది. కడుపులో కుడిప్రక్కను చాల బాధగానుండుటచే అతివ తేకి రాత్రి, తెల్లవారులును ఆయనకు నిద్రపట్టనేలేదు. ఆ పెండిసైటీసు వ్యాధివలననే యీ నొప్పి కలిగినదని డాక్టరులు తలచుచున్నారు.

అమెరికను యువతి హిందూమతము స్వీకరించుట

మిస్ నిల్లా క్రాంప్టనుక్ అను ౨౭ వత్సర ముల అమెరికను యువతి కాశ్మీర దేశములో హిందూమతమును స్వీకరించెను. అచ్చటనున్న పండిత శ్రోత్రియులు ఈమెకు ఆదేశమును పాలించిన దేవత పేరు నీలనాగిని నిడెకిరి.

మిస్ నిల్లా క్రాంప్టనుక్ బెంజామిన్ ఫ్రాంక్లిన్ జాన్ఆడమ్సుల సంతతివారాలు. ఈమె తండ్రి పేరు జార్జి క్రాంప్టనుక్ ఈయన హార్వర్డు జరిరాహైడెల్ బర్గు విశ్వవిద్యాలయములందు వేదాంత శబ్ద ఉత్పత్తి శాస్త్రములయందు డాక్టరుడిగ్రీలను పొంది తన ౨౧ సంవత్సరమున ఒక అమెరికను విశ్వవిద్యాలయమున సహాయ పండితుడుగానుండెను.

ఆధునిక నాట్యకళాభివృద్ధికి ఈయన ప్రయత్నములు తోడ్పడినట్లు మరేమియు తోడ్పడి యుండలేదు. ఈయన స్థాపించిన చిన్న నాట్య మందిరమునందు చార్లి చాప్లనుగారు ... నటింపగోరెను.

అటుపిమ్మట ఈయన గ్రీసు దేశమునకు పోయితన జీవితము నంతయు కవనముతోయుదు గడపెను. ఈయన ౧౯౨౫ లో చనిపోయెను. అప్పటికి ౫౦ ఏండ్లు. గ్రీసువారి భాషాభివృద్ధికి ఈయన చాల తోడ్పడెను. అందు మూలమున ఈయన మరణానంతరము గ్రీసులు వారికి, గ్రీసు దేశపు స్వాతంత్ర్య సమయమున పనిచేసిన బైరను గారికి చేసిన గౌరవము అటివే వారికికూడ జేసిరి. జార్జిగారికి గ్రీసుమ ... చాల ప్రేమ. అట్లేయన కుమార్తెకు కూడ ... సు దేశమునకు సంబంధించిన ప్రతి విషయమునందును చాల యభిమానము. నీలాక్రాంప్టనుక్ ౧౯౨౯నట, పితగోరస్, ప్లేటోల వేదాంతము లకును, బౌద్ధ మతమునకును, హిందూమతములకును గల సంబంధమును గూర్చి, ఏథెను విశ్వవిద్యాలయమున కొన్ని ఉపన్యాసముల నొసంగిన తరువాత నీమెకు సంస్కృత భాషయందును గ్రీసు భాషయందును చేసిన పరిశోధనలకు ఎం. ఏ. బిరుదు నొసంగిరి.

వేదాంత శాస్త్రమునందు చేసిన కృషివల్లనామె చదివినదంతయు ఆచరణయందు పెట్టవలెనని కోరిక యుత్పవించెను. ఈమె నియోగిశ గోరియన్ కావున మాంస భోజనమును ఉద్రేకమును కలుగజేసెడి ఇతర వస్తువులను విసర్జించి సన్యాసినివలె జీవించుట మొదలిడెను. ఇటువలెనేటి సెంటుఙ ... ప్రతేపోట్టం సన్యాసుల నివాసమునకుబోయి అచ్చట అయిదు మాసములు మౌనముగా నుండెను. బాల్యమునుండియు నీమె హిందూదేశము చూడవలెనని కలవరించు చుండెడిది. గ్రీసు ఈ ఉ దేశములయందు తాను పొందిన విద్యను హిందూదేశమాత్రమె పూర్ణముగా భావించుచుండెడిది. ఈమెకు విద్యనేర్పిన వారిలో ఒక ఉపాధ్యాయుడు కలడు. పాలిస్టీనునందలి అరబ్ స్త్రీలందరు ప్రాప్తిమమలయందలి ఈమె అభిమానమును చూచి వాలిపైన నతో నీమె కాహ్వాన మొసంగిరి. తన కా ఆధ్యాత్మిక సౌందర్యము నొసంగిరి. సంస్కృత సాహిత్యము తన ముఖ్యస్నేహితునిగా నెంచుకొనెను. క్రిందటి సంవత్సరము ఈమె భారతవర్షమున కేతెంచినది.

కాశ్మీరమునందు పండితులు చూచి వారి పాండిత్యమునకు నిష్ఠాపవిత్ర్యమునకు చాల ఆనందము పొందినది. ఈమె విడిచివచ్చిన స్థలములందుకంటె ఇచ్చటనే ఆమె కెక్కువ సంతోషము కలిగినది. సాధారణ బీదవారును కూడ ఈ దేశమునందు ఒక విధమైన జ్ఞానమును కలిగియుందురనియు దానిని పశ్చిమ దేశీయులు నూరేండ్లకము గాపరిశ్రమ చేసిననాని పొందజాలరని ఈమె అభిప్రాయము.

“మాజాతి అందరికన్నను హిందూ దేశము ఉత్తమాశయములను భద్రపెట్టు చున్నది” అని ఈమె తెల్పెను. పశ్చిమ దేశమునందు మానసిక సౌఖ్యమును పొందదలచిన వ్యక్తి గట్టుమీదనే చేపవలె కొట్టుకొను చున్నాడనియు హిందూ దేశమునందుదానిని పొందగలడని ఈమె అభిప్రాయము హిందూమతమునందే నియోపితగోరియన్ మతమునకు స్థానము కలదని యామె చెప్పెను.

గత ౧౯౩౧ సం॥ ౧౫ డిసెంబరు నాటి విషయమున

ప్రకటన శాఖవారి సమాధానము

భద్రాచల అభిమానిగారి వర్త

గోలకొండ పత్రిక తే. ౧౫ డిసెంబరు ౧౯౩౧ నాడు, భద్రాచలస్థాన దేవాలయమందున్న గ్రంథనిలయమునుండి గ్రంథముల విక్రయించుటకు పోలీసు వారాజ్ఞాపించినట్లును, దేవస్థానమునందలి యేర్పాట్లు బాగులేవనియు వ్రాసియుండెను.

నిజస్థితి యేమనగా, దేవాలయావరణములో ఒకరు గ్రంథవిక్రయశాల నేర్పరచుకొనియుండిరి. ఆలయములోని కొందరుద్యోగులు, ఆవరణము లోనే వర్తక వ్యాపారాదులు జరుపుట న్యాయము కాదని, ఆదుకాణము నెత్తివేయుటకు ఆగ్రంథ విక్రేతకు దెలిపిరి. కాని ఆ ఆజ్ఞను అతడు వినకపోయినందున దేవాలయమువారు పోలీసు అధికారుల సహాయముచే దుకాణము నెత్తివేయించవలసి వచ్చినది.

దేవాలయపు ఏర్పాట్లన్నియు స్థానికాధికారులు వకీల్లు, సాహుకార్లయొక్క పంచాయతీ కారములచేత జరిపింపబడుచుండును. మరియు జరుగబోయె యింతజాములకు, మొకట కమిటీలో ప్రవేశపెట్టి తదుపరి ప్రభుత్వాంగీకారము పొందబడుచుండును. మహారాజావారియొక్క పద్ధతిని, ద్రవ్యము మొదలగువాటి అంగీకారము విషయమున గూడా తృప్తికరమగు సలహాలపైననే అమలులో పెట్టబడుచున్నది. ఇట్టి పరిస్థితిలో ప్రస్తుత కట్టడిట్టములయందు కమిటీ సభ్యులలో ఏవిధమగు మార్పులు గాకవచ్చుటలేదు.

సంబూద్రి బ్రాహ్మణులకు వెలివేయుట

కాలికట్టులోని కాన్నాతేరి దేవాలయములోనికి సుబ్రహ్మణ్య సంబూద్రిగారిని రానిపేధించిరి. సంబూద్రులు మలబారు బ్రాహ్మణులు. వీరికి దేవాలయము లన్నిటిలోనికి వచ్చుటకు అర్హత కలదు. వీరి నిషేధమునకు వీరి కుటుంబ కళంకమే కారణము. సుబ్రహ్మణ్యంగారి కుటుంబములో నొక స్త్రీ ఘోషాలేక బహిరంగసభలో పాల్గొనినది. అట్లొనరించుట కులమర్యాదకు భంగము. అందుచే కొందరి నాయకుల సలహాపైని దేవాలయాధికారుగారు సుబ్రహ్మణ్యంగారికి దేవాలయ ప్రవేశ అర్హతను తొలగించిరి.

దేవదాసు గాంధీగారి విడుదల

అలహాబాదు ఆగస్టు ౨౭:-

నేడు మహాత్మా గాంధీగారి కుమారులగు దేవదాసు గాంధిగారు ... నియమము లేక కారాగృహ విముక్తులైరి ... సంబంధమగు పనులకై కాశీవెళ్లినారని ... పూర్వమిట్టి వచ్చిన వర్తమానముల ... చుచున్నది. (అ. ప్రె.)

ఫాదరు ఎల్విసుగారు వ్రాసిన గ్రంథమును దొరతనమువారు నిషేధించుట

“సరిహద్దు రాష్ట్రములో నేమిజరుగుచున్నది” అనుశీర్షికగల గ్రంథము

పెషావరు, జూలై ౨౭:-

“సరిహద్దు రాష్ట్రములో నేమిజరుగుచున్నది” అను శీర్షికతో ఫాదరు ఎల్విసుగారు యింగ్లీషులో వ్రాసిన యొక చిన్న పుస్తకమును “నిజాలెవాంగేలిజం” అను శీర్షికతో భారత స్వాతంత్ర్యసంఘమువారు యింగ్లీషులో ప్రకటించిన కరపత్రమును రాజద్రోహకరములని ... ద్వేషమును కలిగించుచున్నవని ... వీటిని ప్రకటించినవారు ... నిషేధించిరి.

ప్రెస్సు జమానతులకు ౧౦,౦౦౦ రూపాయల కోరుట

ఈ పత్రికలో ... గూడ ఆక్షేపణీయములగు విషయములు ప్రకటించుచుండుట వలన ... ముద్రాలయమునకు ప్రెస్సుగా 5000 ను పత్రికకు ప్రత్యేకముగా 5000 ను మొత్తము 10000 రూపాయలు చెల్లింపవలెను.” అని ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు నేడు నవానంద ... చేసెను.

విలేఖకులకు సూచన

మా పత్రికకు ప్రకటనార్థము పంపు వార్తలు విడియక్షరములతో తమ సంతకమును చేయకయు, చేసినను పూర్తి చిరునామా దెలుపకయు వ్రాసి పంపిన ప్రకటించబడవు. ప్రకటించబడని వార్తలు ఏకారణముచేతనైనను తిరిగి పంపబడవు. వివరము కోరువారు చీట్లు పంపిననేకాని జవాబీయబడదు.

వ్యవస్థాపకుడు

గోలకొండ పత్రిక
అంగీరస నామ సం॥ శ్రావణ శు॥ ౧
బుధవారము

మన ఆర్క్షశాఖవారి ప్రచురములు

మన ఆర్క్ష శాఖవారీ సంవత్సరము రెండు చిన్నగ్రంథములను ప్రకటించినారు.

౧. గావీమఠము, పాల్కిగుండు శాసనములు

౨. షితాబ్ ఖాన్

ఈ రెండు గ్రంథములు మాసపుకాలికులకు బులెటిన్ వారికి పంపినట్లున్నది. కాని మాకు పంపలేదు. ఇతర ఉర్దూ పత్రికలకును పంపినట్లు కానరాదు. పంపిన బుల్లెటిన్‌లవలె దాచిపెట్టబడి యుండును. సంస్థానములలో సాధారణముగా అనేక శాఖాని వేదికలు అనేక స్థానిక పత్రికలకు పంపు ఆచారములేదు. బయటి పత్రికలకు తీసుకుని పంపుచుందురు. ప్రభుత్వమువారిని పంపుమని ప్రార్థించినను పంపరు.

అయినను మేమిట్టి స్థితిలో పై గ్రంథములను విమర్శించు భాగ్యము లేకున్నను సూచనమాత్రము చెరవేర్చెదము.

మొదటి గ్రంథములో అశోకుని శాసనములు ముద్రింపబడినవి. అచ్చు, పటములు, కాగితములు, వీని అందములో నేమియు కొదువలేదు. ఖర్చుకూడా తగినట్లే అయియుండును. ఎంతో తెలుపలేదు. కాని యొక యంశము మాత్రము గమనింపదగినది. ఇంగ్లాండులోనుండు టర్నర్ అను దొరవారీ గ్రంథమును వ్రాసినారు. ఇంగ్లాండులోనే యీ గ్రంథము అచ్చైనది. మన దేశములో వేలకొలది పాలీ సంస్కృతము తెలిసిన పండితులును, పరిశోధకులును, లిపి తెలిసినవారును, మంచి యంత్రాలయములును, మంచి సిరాయు, మంచి కాగితములును (అట్టవేవడతో సహా) దొరకుచున్నారు దొరకుచున్నవి.

ఇక్కడి పండితులచే వ్రాయించి యిచ్చటనే ముద్రించియుండిన సగము కాదుకదా పాతికధర లోపలనే యీ బేరమంతయు కుదిరియుండెడిది.

ప్రభుత్వ ద్రవ్యము విశేషముగా ఖర్చగుటకు మారుగా నదే ద్రవ్యముచేతనే యింకను ౧౦ అంతల పనిచేయ వచ్చునని, ద్రవ్యమును మిగిలించిన నితరపనుల కుపయోగించ వచ్చునని యు మా సూచన.

దీని భావమేమి తిరుమలేశ

గష్తీనిషాన్ ౫౩

మూడు నెలల పరిమితి దాటి

నేటికి ౧౧౪ దినములైనది.

ఇక రెండవది. షితాబ్ ఖాన్ శాసనమునకు సంబంధించినది. ఇందు ౨౦ పుటలకథ ౬ పుటల పటములు కలవు. ధర మూడు రూపాయీలు. ఇది ౧౯౨౧ వ సం॥ లో పరిశోధనకు మొదలైనది. ౧౧ పండ్లలోపలనే సిద్ధమై ముద్రింపబడినది. ఒక్క శాసనము పరిశోధించుటకు ఇన్ని సంవత్సరములు పట్టినది. దీనిలోపల నెచ్చట జూచినను కే. పి. లక్ష్మణరావుగారి దివ్య హస్తమే కనబడుచున్నది. ఆంధ్ర కావ్యములలో చిత్రాపుఖానని హాహాలావారుసెప్పు ఆంధ్రము తెలియని హీరానందశాస్త్రిగారియ్యజాలరు. ఈ గ్రంథము దక్షిణమున నీలగిరిలో వ్రాయబడినది ఉత్తరమున కలకత్తాలో ముద్రింపబడినది. శాసనము తెలుగులిపిగాన తెలుగు అచ్చులిపిలో కూడ ముద్రించియుండిన తెలుగు తెలిసినవారికి సులభగ్రాహ్యముగ నుండెడిది. కాని యింగ్లీషు అక్షరములతో తెలుగు లిపిని (Transliteration) వ్రాసిన చదువుట చాలా కష్టముగా నున్నది. ఇటి వ్రాతను జదివిన తెలుగువారికా భాష జర్మన్ భాషవలె స్ఫురింపవచ్చును.

ఇకముందైనను ప్రభుత్వమువారు తమ ప్రాంత సర్కారీ ముద్రాలయమునందుగా మన గ్రంథ అచ్చువేయించ కూడదని కోరుచున్నాము. మరియు మాటిమాటికి మన దేశశాసనములను పరిశీలించి వ్రాయించికొనుటకై నీలగిరికో, ఆక్స్‌ఫర్డుకో, ఢిల్లీకో, మద్రాసుకో, కలకత్తాకో, ఉరుకుట వలన సర్కారు ద్రవ్యనష్టము కలుగును. ఆర్క్ష శాఖలో మార్పుల యవసరము ఇందువలన కనబడుచున్నది.

సైకిలు మోటారు నెదుర్కొనుట

౨౭ తేదీ సాయంత్ర మొక మహమ్మదీయుడు తన సైకిలు పైనెక్కి హుసేను సాగరము చెరువుకట్టమీదుగా వెళ్లుచు నొక మోటారును నెదుర్కొనెను. అతనికి తలపై గాఢమైన దెబ్బ తగులుటచే స్మృతి తప్పి పడియుండెను. ఆ సమయమున అం మోటారులో ఆమార్గమున వెళ్లుచుండిన డాక్టరు ఆర్. యస్. నాయుడుగారు వానిని చూచి మోటారులో నెక్కించుకొని ఉస్మానియా దవాఖానకి గొనిపోయిరి. రోగికొక్క గాయములు మాని మంచి స్థితికి వచ్చుచున్నట్లు తెలియుచున్నది.

రాజకుమారులు పూనా వెళ్ళుదురు

యువరాజులగు వలీఅహద్ అజాంజాబహద్దరు, వలీఅహద్ మువజాంజాబహద్దర్ గార్లు, షహజాదీ హజరతదుర్రెషెవార్ బేగం, షహజాదీ నీలోఫర్ ఫర్హత్ బేగంగార్లతో సహా ఈ నెలలో పూనా వెళ్లి ఘనత కెక్కిన ఆగాఖాన్ గారి భవనమునందుండెదరని తెలియుచున్నది.

జూలై ౨౪ వ తేదీని బెంగుళూరునందు జరుపబడిన క్రీడా ప్రదర్శనమునందు దుర్రెషెహవార్ దుల్హనబేగం సాహెబా రాణి గారు బహుమతులు పంచిపెట్టిరి. బహుమతులు పొందినవారి నభినందించుచు నా యుపన్యసించిరి. యువరాజులిద్దరును మైసూరు దివాన్ గారగు సర్ మిర్జాఇస్మాయిల్ గారును ఈ ప్రదర్శనమునకు దయచేసిరి.

స్థానిక వార్తలు

శాసన సభ

ముఖ్య చట్టములను చర్చించి పరిష్కరించుటకై, ఈ మాసము ౨౫ వ తేదీన (ఆగస్టు ౩) శాసనసభ సమావేశమగును. వ్యవసాయదారులకు ధనవంతులకు సాహుకార్ల వలన ఏలాటి బాధలు వాటిల్లకుండ వారి భూములు వారికే దక్కునట్లు చేయుట విధవా పునర్వివాహ విషయములు ఈ సభయందు చర్చింపబడును.

సర్కారువారు ప్రజల సౌకర్యార్థము గృహములు నిర్మించుట

నాంపల్లిలోను కట్టబడిన గవర్నమెంటు బ్లాకులకంటె వాటికిని, పబ్లిక్ గార్డన్ ప్రక్కనున్న వల్లభదాసుగారి సంస్థానమునందు నిర్మింపబడుచున్నవి. ఈస్థల సాంపత్తు వారసులైనరయినందున, సంస్థానమును యాజమాన్యము చేయుచున్న ప్రెసిడెన్సీ కోర్టు ఆఫ్ వార్డ్సు వారు బ్లాకులను ప్రజల కద్దెకిచ్చెదరు. బ్లాకులు కొద్దిరోజులలో పూర్తిగా తయారగును.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసములు

ఈ విశ్వ విద్యాలయమువారు, ఆచార్య సర్ సి. వి. రామన్ గారిని తమ కళాశాలకు వెంచేసి, ఉపన్యాసమిమ్మని, గత కొన్ని సంవత్సరములనుండి ప్రార్థించుచున్నారు. ఈ సంవత్సరము వారు ఆహ్వానము నంగీకరించిరనియు, సెప్టెంబరు నెలాఖరులోగా యిక్కడకు దయచేతురనియు తెలియుచున్నది.

వక్తృత్వ పోటీలు

గత శుక్రవారము నాడు, రెడ్డి జనసంఘము వారిచే, రెడ్డి హాస్టలునందు, ఉన్నత పాఠశాల విద్యార్థుల వక్తృత్వ పోటీ జరుపబడెను. ఇంగ్లీషు ఉపన్యాసకులలో జె. అశ్వారెడ్డిగారును, తెలుగున నుపన్యసించినవారిలో సదాశివరెడ్డిగారును మొదటివారని తీర్పు చేయబడెను. బారిస్టరు దామోదరరెడ్డి, వి. ఎన్. నరసింహారెడ్డి, శేషారెడ్డిగార్లు పరీక్షకులుగ నుండిరి. "సాంఘిక దురాచారములు, వాటిని నిర్మూలము చేయు విధానము" అను విషయమునుగురించి ఉపన్యసించిరి.

కళాశాలా విద్యార్థులను, ఉన్నత పాఠశాల విద్యార్థులకును వ్యాసరచనయందు పోటీ జరిగెను. ఈ పందెముల యందు నెగ్గినవారికి, కొద్ది దినములలో జరుగనున్న రెడ్డి వసతిగృహ వార్షికోత్సవమునందు బహుమతులు పంచిపెట్టబడును.

ఉద్యోగము

నిజామాబాదు జూనియర్ సివిలియన్ తహసీల్దారగు మౌల్వీ మహమ్మద్ ఫారూఖీ బి. ఏ గారు, కస్టమ్సు శాఖయందు కస్టమ్సు సూపరింటెండెంటుగా నియమింపబడిరి. ఈ ఉద్యోగము క్రొత్తదైనది. జీతము రూ. ౨౫౦ మొదలు ౬౦౦ వరకు ఉండును.

మార్పులు

ఈ దిగువ పేర్కొనబడినవారు, తమ క్రింద సూచింపబడిన చోట్లకు అసిస్టెంటు కలెక్టరుగా మార్చబడిరి.

(౧) మౌల్వీ అమీర్ అలీఖాన్ హెచ్. సి. యస్ గారు నిర్మలకును.

(౨) ఖలీలు హసన్ గారు పర్భణికి.

(౩) సయ్యద్ హకీము రాస్‌ఖాన్ శాస్త్రి హెచ్.సి.యస్ గారు హింగోలీకి

(౪) సయ్యద్ ఖాసిము అలీఖాన బి. ఏ. గారు ఆసఫాబాదుకు

(౫) వాజిద్ అహమద్ బేగుగారు లింగసుగూరుకు.

(౬) అబ్దుల్లా ఖాన్ గారు రాయచూరునందలి పండోర్డు, బస్తీ డివిజనకు,

(౭) అహమద్ సొయిద్ సిద్దిక్వీగారు నిజామాబాదుకు

(౮) మౌల్వీ మిర్జా మెహదీగారు కంధారుకు

(౯) ముస్తఫా అలీఖాన్ గారు లాతూరుకు

[illegible] వార్షికోత్సవము

[illegible]

[illegible] పుర పాలక సంఘము

[illegible] జరిగిన సభయందు, హైదరాబాదు పుర పాలక సంఘము [illegible] పురపాలక కమీషనరును [illegible] హైదరాబాదు నగరాభి వృద్ధి సంఘపు డైరెక్టరుగారి అధీనములో నుంచునట్లును తీర్మా నించిరి. ఈ ప్రధాన విషయమును పరిష్కరించుటకై కౌన్సిలు సంబంధించిన మంత్రిగారి అధ్యక్షత క్రింద ఈ సభ జరి గెను. ఈ పురపాలక సంఘమునందింతవరకెప్పుడును ఇట్లు జరిగియుండలేదు.

రోగుల మోటారు

అఫ్జలు గంజులోనున్న ఉస్మానియా ఆసుపత్రికి గాను రోగులను తీసుకొని వెళ్లు మోటారునొకదానిని కొనుటకై ఉత్తరువు వీయబడెను.

షౌకతలీ

మౌలానా షౌకతాలీగారు ౨౯వ తేదీ సాయంత్రము రైలులో బొంబాయి వెళ్ళిరి దారియందు కొప్పరస్టులకు కలసల్ పొట్టుకసిరుగారు ౩౦వ తేదీ సాయంత్రపు రైలులో దారి యందు వెళ్ళిరి.

అల్పాహారవిందు

రాజా ధనరాజగిర్జి బహద్దరుగారు గతవారమున బెంగు ళూరు మెజస్టిక హోటలునందు యువరాజులగు వాల్ షనుఖ జమ్‌జ బహద్దరు, నవాబు మువజమ్‌జ బహద్దరు గార్లకును, నుర్దన బేగమ్ సాహెబారాణిగారికిని అల్పాహారవిందొసంగిరి.

సికింద్రాబాదులో ప్లేగు

జూలై ౩౦వ తేదీ శనివారమునాడు సికింద్రాబాదు కుం డలబజారులో నొకరికి బిళ్ళసంబంధమైన ప్లేగుతగిలెను ౨౭ వ తేదీన ఆ బజారునందే మరొకనికి ప్లేగు తగులగా వానిని అమీరు పేటకు గొంపోయిరి. ఆరోగియు ౨౯వ తేదీన మరణించెను:

ఈ వ్యాధి కలుగుటకు కారణము శోధించుటకు అభివృద్ధి కాకుండుటకై తగిన చర్యలు తీసికొనబడుచున్నవి. ఆ ప్రదే శమునందలి ఎలుకలను పరీక్షించి చూడగా ప్లేగు ప్రబలునట్లు తోచుటలేదు.

నిజాం కాలేజీ చారిత్రిక సంఘము

ఈ సంఘమువారియొక్క ప్రథమ సమావేశము జూలై ౩౧ వ తేదీ సాయంత్రము [illegible] గంటలకు కాలేజీహాలు నందు జరుగును డాక్టరు జియాఉద్దీను అహమ్మదు ఎం. ఏ పి. హెచ్. డి. గారు అన్యదేశముల యందలి విద్యార్థుల సంఘములను గూర్చి ఇంగ్లీషుభాషలో నుపన్యసించెదరు డబ్ల్యు టర్నర్ ఎం. ఏ (ఎడింబరో)గారు అధ్యక్షులుగ నుండు టకు దయతో నంగీకరించిరి.

జొన్నకంకులను దొంగిలించుట

జూలై ౨౫ వ తేదీన ఇరువురు మహమ్మదీయ క్షత్ర వాసులు [illegible] తోటలనుండి యొక్కకొన్ని కంకులను దొంగిలించిరి. వారిని గురువారము మధ్యాహ్నము ద్వితీయ న్యాయాధిపతులగు [illegible] గార్లయొద్దకు తీసుకొని పోగా వారు పేద నేరమును ఒప్పు కొనిరి న్యాయాధిపతిగారు వారిని జరిమానాయించి వదలి వేసిరి.

ఉద్యోగములనుండి తీసివేయుట

సికింద్రాబాదు అంతకారుల పరిపాలనలోనున్న గవర్న మెంటు ప్రయిమరీ పాఠశాలలయొక్క ఉపాధ్యాయులలో పదకొండుమందిని జూలై ౧వ తేదీనుండి ఉద్యోగములు చాలించుకొనవలసినదిగా నోటీసులు జారీచేయబడినవి. అం దులో పదుగురు తమ స్థానములయందు తమను మరల నెల కొల్పవలసినదని ప్రార్థించుచు విద్యాశాఖాధ్యక్షులగారి ద్వారా స్థానిక కమిటీలకు అర్జీలనంపినారని తెలియు చున్నది.

జాగీరుదారులు హిస్సేదారులు
సమావేశమగుట

[illegible] వ తేదీన నవాబ్ సాలార్ జంగ్ దేవిడీలో మహా [illegible] జాగీరుదారుల [illegible] గురించి శాసించిన [illegible] జాగీరుదారు హిస్సే [illegible] సమావేశమైరి.

నైజాం రాష్ట్రమునందు దాదాపు నూరు జాగీరుదారులను ఐమువందలకుపైగా హిస్సేదారులును కలరు, వీరు మిగుల ప్రా ముఖ్యులుగా నెంచబడుచుండిరి. కనుకనే జాగీరునకు జేష్ఠ దే వారసుగానుండవలెనని సిఫారసు చేయబడెను.

ఈ సభకు నూరుమంది జాగీరుదారులు వచ్చియుండిరి. కొలది రోజులలో జరుగనున్న సభకు, ఈవిషయమునందరకు సం బంధించినదగుటక. దీనికి సంబంధించిన వారందరిని పోగుచే యవలయునని నిశ్చయింపబడెను.

ప్లేగు వృత్తాంతము.
౧౩౪౧ వ ఫసలీ అమర్దాదు నెల

౧౩౪౧ వ ఫసలీ అమర్దాదునెలలో హైదరాబాదున గరమందు ప్లేగువ్యాధి లేదు,

గత ఐదుసంవత్సరములలో అమర్ దాద్ నెలలో ప్లేగు తగిలినవారియొక్కయు ఆందువలన సంభవించిన మరణముల యొక్కయు సంఖ్యలు ఈ క్రింద పేర్కొనబడినవి.

అమర్ దాద్	తగిలినవారు	మరణములు
౧౩౩౭	—	—
౧౩౩౮	—	—
౧౩౩౯	—	—
౧౩౪౦	—	—
౧౩౪౧	—	—

పరిపాలకసంఘ సరిహద్దులలో గాని, మిలిటరీ ఆవరణ ములందుగాని ఎలుకలు పడుటలేదు.

చుట్టుప్రక్కలనున్న ౨౩ గ్రామములయందు ఎలు కలు పడినట్లు తెలుపబడెను. ౭౫౩ ఎలుకలను పరీక్షింపగా ఒక్కదానికైనను ప్లేగు తగిలినట్లు తేలలేదు. ఈ నెలలో ఎలు కలకు ౬,౬౭,౫౧౧ విషపు ఎరలు పెట్టిరి. ౪౨,౦౩౪ జీవించి యున్న ఎలుకలు పట్టుకొనబడినవి. ౯౪౨ ఇండ్లు పొగవేయు ట ౧౧ గృహములు శుభ్రపరుచుట ౧౨౯౯ ఎలుక కన్న ములు మూసివేయుట యీ నెలలో జరిగినవి.

౩౯ సమీపగ్రామములయందు ౪౬౨౯ జీవించియు న్న ఎలుకలను పట్టుకొనిరి ౨౬౪ ఇండ్లు పొగవేయుట ౩౯ ఇండ్లను శుభ్రపరుచుట, ౭౧౧౦ ఎలుకకన్నములు మూయుట ౪౬౩ మనుష్యులకు టీకాలువేయుట మొదలగుపనులు జరిగి నవి. సమీపగ్రామమగు బొల్లారంలో ఇప్పటికిని ప్లేగుఉన్నది.

ఈనెలలో మూడు జిల్లాలలో ప్లేగుకలిగెను గాని ఎవ రు మరణించలేదు ౧౨౧ మందికి టీకాలువేసిరి.

డాక్టరు జాన్ లోగారు

డిచ్ పల్లి కుష్ఠు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెం టుగారగు డాక్టర్. జాన్. లో. యమ్ సి యమ్. బి గారిని కలకత్తాయందలి గవర్నమెంటు వైద్య పాఠశాలలో కుష్ఠు రోగ పరిశోధకునిగా నియమించిరి, వీరు డిచ్ పల్లి ఆసుపత్రి మిగుల ప్రాముఖ్యతను వచ్చునట్లు చేసిరి. వీరక్కడనుండు కాలమున, వైద్యమునకు సంబంధించిన గవర్నమెంటు ఉద్యో గులు డిచ్ పల్లి ఆసుపత్రిలో పని నేర్చుకొనుచుండువారు. కుష్ఠువ్యా ధియొక్క ప్రాబల్యతను పరీక్షించుటకై, వీరు నిజామాబాదు తాలూకాను పరిశోధించి, నూటికి ఒకడు కుష్ఠురోగి అని నిర్ధా రణ చేసిరి,

రెవరెండు సి. ఇ. పార్కరుగారు

కొన్ని రోజులక్రిందట వీరికి మోటారు ప్రమాదము వాటిల్లి. ప్రస్తుతము మెదక్ లో నున్నారు. వీరి మోటారు, నవాబ్ ఒక్ పుద్దౌలాగారి మోటారు ఎదురైనది అగుట చేత. పార్కరుగారికి కొన్ని దెబ్బలు తగులుటయే గాక, వారి మోటారు చెడిపోయెను. నవాబ్ ఒకుపుద్దౌలాగారు, పా ర్కరుగారి మోటారును బాగుచేయించుటకు అగుఖర్చులను తాను భరింతునని వాగ్దానము చేసిరని తెలియుచున్నది,

కాలమాన నివేదిక

౧౩౪౧ వ ఫ॥ మహారేవర్ ౧౦ మొదలు ౧౬ వరకు వర్షము

ఈవారములో సామాన్యవర్షము కురిసెను, నైజాంరా ష్ట్రమున సరాసరి ౨౦౨ అంగుళములవర్షము కురిసెను.

పైరులు

బీదరు. మెదకు.నిజాంబాదు జిల్లాలలో చెఱకుపంట మంచిఅభివృద్ధిలోనున్నది. ఖరీఫ్ పైరు కొన్నిచోట్ల కలు పు తీయుచున్నారు. కొన్ని తావులయందు వర్షాధిక్యముచే ఈ పనులన్నియు ఆపబడినవి. పర్భణీజిల్లాలో కొన్నిచోట్ల యీచిన్నమొక్కలకు దోమకాటుకూడతగిలినది. బీదరుజిల్లాలో కొన్నిచోట్ల ఎలుకలు పైరులకు చెఱచుచున్నవి, మహబూబ్ నగరు, నల్గొండజిల్లాలలో కొన్నిచోట్ల రిముడ్ధాలు నాటుచు న్నారు. నాందేడు, మెదక్, మహబూబ్ నగరు, నల్గొండ నిజాంబాదు. ఆదిలాబాదు, కరీంనగరు జిల్లాలలో కొన్నిచో ట్ల అవీపైరు సాగుబడిఅగుచున్నది. పర్భణీ, గుల్బర్గా, రాయ చూరు, ఆదిలాబాదుజిల్లాలలో కొన్ని ప్రదేశములయందు రబీపైరు వేయుటకై భూమి తయారుచేయబడుచున్నది.

పశుగ్రాసము

గుల్బర్గా ఉస్మానాబాదు జిల్లాలలో కొన్నిచోటుల యందు త్రాగుటకు వలసినంతనీరు దొరకుటలేదు నల్గొండజి ల్లాలో కొన్ని ప్రదేశములయందు పశుగ్రాసము చాలకుండెను. రాయచూరుజిల్లాలో అక్కడక్కడ వలసినంతనీరును, పశు వులకు గ్రాసమును లభించుట దుష్కరముగానుండెను. ఔ రంగాబాదు, బీడు. ఉస్మానాబాదు. మెదకు. మహబూబ్ నగరు, నల్గొండ, నిజామాబాదు, వరంగలుజిల్లాలయందు కొ న్నిచోట్లు పశువులవ్యాధులు ప్రబలముగానున్నవి.

ధాన్యము

గోధుమలు, బియ్యము, జొన్నలు సరాసరిన హాలీరూపా యి ౧కి రా౹, ౭౪, ౧౮౪ శేర్లవంతునచిల్లరగా అమ్మిరి. మొన్న టిగతవారమున ఇవి హాలీరూపాయి ౧కి రా౹ ౭౪,౧౫, శేర్లవం తున అమ్మిరి. గతసంవత్సరము ఈ రోజులలో వీటిని హాలీ రూపాయి ౧కి రా, ౭, ౨౧౪ శేర్లచొప్పున అమ్మెడివారు.

ఉపన్యాససభ

గత ఆదివారము నాటి సాయంకాలము నా లుగు గంటలకు బాలికల ఉన్నత పాఠశాలమం దిరమున సారస్వత సంఘము పక్షమున వాగ్వివా ద సభ జరిగెను. శ్రీమతి నడింపల్లి సుందరమ్మ గారు అధ్యక్షత వహించిరి. శ్రీమతి డి కమ లావతిగారు (విద్యార్థిని) నాటి ముఖ్యోపన్యాస కురాలుగా నుండి "ఆరోగ్యమార్గము వలన లాభ ములను" గురించి ఉపన్యసించిరి. శ్రీమతులు జయలక్ష్మి, సంఘం యశోదాదేవిగార్లు నష్టము లను గురించి వాదించిరి. ఇందిర, ఏకాంబరము లను విద్యార్థినులు లాభములను విశదీకరించిరి. శ్రీమతి సుందరమ్మాళ్ గారు గానవిద్యా నైపు ణ్యమును ప్రదర్శించి సభ్యాబాంధ్రులను ఆనందపర వశుల గావించిరి. శ్రీమతి కామాక్షమ్మాళ్ గా రు వేదాంత విషయమును గురించి ఉత్కృంఠి స ర్వసమభావమును హితముగ నుపదేశించిరి.

అధ్యక్షురాలి ఉపసంహార వాక్యముల తరు వాత కృతజ్ఞతా సూచనా నంతరము సభముగి సెను.

కరీంనగరు

(ఒక విలేఖరి)

ఈ పురమున ఆదిమాంధ్రుల గృహములు పోయిబోయి నందుగలవు ఇందలి పదేలు పటువారీలు తమ [illegible] సాము ఆదిమాంధ్రులనుండి యింత సర్కారీభూమిలో నున్నందున భూమిశిస్తు వసూలుచేయబడినవారు ఈసంవత్సరము కూడ పూర్వమువలెనే వసూలుచేయబడెను. దీనిపై ౨౫౦ మంది ఆదిమాంధ్రులు శ్రీ కిరణ్ణపంతులుగారి నాయకత్వ మున అవ్వలు తాలూక్దారు గారివద్దకు వెడలి తమకష్టములను విన్నవించుకొనిరి దయార్ద్రహృదయులగు తాలూక్దారు గారు సి గతులన్నియు తెలిసికొని పదేలు పటువారీలను మెచ్చుకొ పిరి. గిర్దావరుకు జార్మనా విధించిరి. ఇప్పుడీ అభియోగము మొదటి తాలూక్దారుగారిదగ్గర నడచుచున్నది.

శ్రీయుత పేసరి కిరణ్ణపంతులుగారు స్వజాతీయోద్ధ రించుటకై తీవ్రకృషి సల్పుచున్నారు. కరీంనగరుజిల్లాలో ఆదిమాంధ్రులువారి కష్టములకై అవసరమైన వ్యవహారములు నడుపుటకు పంతులుగారికి [illegible] కమొసగియున్నారు

ఈ జిల్లాలోని క్రైస్తవ [illegible] గా ఈమతము స్వీకరిం చినవారు) మరల హి [illegible] నుమునందు చేరుటకు యత్నించు చున్నారని తెలియుచున్నది.

డివెలరాగారి ఉపన్యాసము

ఐరిషురయితులకు అభయము

జూలై 31వ నాడు ట్రినిటీకాలేజ్ గ్రీన్‌లో బహిరంగ సభ గావింపబడెననియు, సుమారు 10 వేలమంది సభకు విచ్చేసిరనియు దెలియుచున్నది. పిమ్మట డివెలరాగారు ఉపన్యాసమును ప్రారంభించిరి. బ్రిటిష్ రాజకీయవేత్తలు ఐర్లెండును గొడ్లచావిడి మాదిరిగా చేయదలచిరనియు, ఐర్లెండులోని పాడి పంటలవలన బ్రిటిష్ ప్రజలకు స్వల్పవ్యయముతో భుక్తికి ఏర్పాటు చేయదలచిరనియు, అందుచే ఐర్లెండు ప్రజలు నిరుద్యోగులుగా నుండుటకుగాని యితరదేశములకు బోవుటకుగాని కారణ మేర్పడుచున్నదనియు దానివిషయమై ప్రభుత్వము వారొనగనున్న సదుపాయములను వ్యవసాయదార్లు అందుకొని బాగుపడగలరనియు డివెలరాగారు నుడివిరి. మరియు తమ దేశములో ఉత్పత్తికాగల వస్తువులనే యితరదేశములనుండి తెప్పింపవలదనియు భూమిశిస్తులను వ్యవసాయదార్లు ఇవ్వలేక పోయినచో వారికే చిక్కులు సంభవింపగలవనియు దేశములో ఒకరిమీద నొకరు ఆధారపడియే యున్నారనియు డివెలరాగారు చెప్పిరి. యిట్టి పరిస్థితు లెప్పుడును కలుగ ననియు ఈ సమయమున మనమెల్లరము సోదరభావముతో సహకార మొనర్చుకొనవలెననియు బ్రిటిష్ వారితో ఒడంబడికను చేసికొనుట తేలిక యనియే మీకు తోచవచ్చుననియు అట్టి విధముగ తలంపవలదనియు, బ్రిటిషువారికి లోబడకుండ తమ్ము తామే రక్షించుకొనుట యెంతయు మంచిదనియు డివెలరాగారు సభలో ఉపన్యాసమును గావించిరి.

అడవియేనుగులు గ్రామము నష్టపరచుట

ఇద్దరిని చంపివేయుట

మంగళజాయినుండి యేనుగులవలన తటస్థించిన విపత్తు తెలియుచున్నది. జూలై నెల 26 తేదీ రాత్రి అడవియేనుగులగుంపు గ్రామమును సమీపించినది. పొలము కాపరియొకడు వాటిని తన పంటచేనునుండి తోలప్రయత్నించెను. అందులకై కాగడా నుపయోగించి, వాటిని భయపెట్ట నుద్దేశించెను. కాని యేనుగు లాతని లక్ష్యముచేయక, చంపివేసినవి. ఈ సమాచారము తెలియగనే ఆచోటికి సిపాయీలు వెళ్లి తుపాకులు పేల్చి వాటిని తరుమ ప్రయత్నించిరి. సిపాయీలలో నొకడు మృతినొందెను. ఏనుగులు, గ్రామములో నొక పాఠశాలను, దాని నంటియున్న దుకాణమును నాశనమొనర్చి, అందున్న యిద్దరు మనుష్యులను తీవ్రముగ గాయపరచినవి.

అలహాబాదులో స్వరాజ్యభవనమును వలంటీరులు మరల వశపరచుకొన గోరుట

స్వరాజ్యభవనమును వశపరచుకొనుటకు మరల 25 మంది వెళ్లిరి. పోలీసువారు 25 మందిని అరెస్టుచేసి తక్కినవారిని తరిమివేసిరి.

విదేశీబట్టలు నమ్ముచున్న మహమ్మదీయుల దుకాణముల యెదుట పికెటింగు చేసినందులకు 8 మందికి చెరి 6 నెలల కఠినశిక్ష వేయబడెను.

ఇటీవల ఊరేగింపు జరిపినందులకు ఫిరోజ్ ఘాండీగారిని అరెస్టుచేసిరి.

బాలమందికి నోటీసులు పంపబడెను

ఈ నెల 22వ తేదీని హిండియాలో నల్ల జండాల ఊరేగింపు జరిపినందులకు ముగ్గురికి చెరి 6 నెలలు శిక్షవేయబడెను.

మీర్జాపూరులో ముగ్గురికి చెరి 28 నెలలు శిక్ష వేయబడెను.

భారతకాంగ్రెసు స్థాయిసంఘ సభ్యుడగు మండల గుప్తగారిని ఏలూరులో మరల అరెస్టు చేసిరి.

అమ్మనసభను చెదరగొట్టినందులకు శిక్ష

మండల సభను జరిపినందులకు 10 మందికి అమ్మనుసభను చెదరగొట్టినందుకు 18 మందికిని చెరి 6 నెలలు శిక్ష వేయబడెను.

కాన్పూరునుండి బహిష్కరించుట

నవజవానుచెరకా సంఘమునకు చేరిన శంభుదయాళుగారు కాన్పూరులో నుండగూడదని నోటీసు పంపబడెను.

శ్రీమతి సేనగుప్తసతిగారి జల్పగిరి ప్రయాణము

సేనగుప్తగారిని చూడబోవుట

సేనగుప్తగారికి మరల రక్తపోటు హెచ్చినదని తంతివార్త వచ్చుటచే శ్రీమతి నెల్లీ (సేనగుప్తగారి భార్య) గారు జల్పగిరికి బయలుదేరిరి.

కటకములో వలంటీరులు స్వరాజ్యాశ్రమమును వశపరచుకొన గోరుట

బెత్తపుదెబ్బలశిక్ష

కటకములో 24 మంది వలంటీరులు స్వరాజ్యాశ్రమమును వశపరచుకొనుటకు ప్రయత్నించినందులకు వారికి చెరి 16 దెబ్బలు శిక్షవేయబడెను. వీరిలో 5 గురు 20-25 యేండ్ల మధ్య వయస్సువారు తక్కినవారు 16, 20 యేండ్ల మధ్య వయసువారు.

ఇండియా లీగు ప్రతినిధులు

భారతదేశమునకు రానుండుట

ఆగస్టు నెల 22వ తేదీని ఇండియా లీగు ప్రతినిధులు లండనునుండి బయలు దేరెదరు

లండనులోని యిండియా లీగును ఇటీవల ఎలినుపలికెన్సను కన్సి. హూని కాపెట్టు (లేబరు అభ్య ర్థుల సంఘము) ... [illegible] ... టక్కు, (వెనక ... [illegible] ... రసభ్యులు, కృష్ణమీనను ... [illegible] ... తేదీని గాంజెస్ అనుస్టీమరులో యిండియాకు బయలుదేరిరి.

"భారతదేశమునందలి వ్యవహారములను ... అన్ని పక్షములవారి అభిప్రాయములను తెలుసుకొనుటకే మేము యిండియాకు వెళ్ళుచున్నాము. కాంగ్రెసు, గవర్నమెంటు, మహమ్మదీయులు మొదలగు అన్ని పక్షముల నాయకులను మేము సందర్శించుటకు సిఫార్సు ఉత్తరములను తీసుకొని వెళ్ళుచున్నాము. ఇండియాలో అన్ని ముఖ్యస్థలములకును వెళ్లెదము. నవంబరు నెల 2వ తేదీని బొంబాయినుండి బయలుదేరి మరల యింగ్లాండు వచ్చెదము. అటుపిమ్మట నొక నివేదికను సిద్ధపరచెదము. దానిని లీగువారు చట ప్రకటించెదరు." అని కృష్ణమీనను గారు తెలిపిరి.

కామిల్లాలో పోలీసు సూపరింటెండెంటుపై కాల్పు

ఒకనిని అరెస్టుచేయుట

కామిల్లాలో అడిషనలు పోలీసు సూపరింటెండెంటుగా నున్న ఇ. బి. ఎల్లిసన్‌గారు బైసికలుమీద తన బంగళాకు వచ్చుచుండెను. వెంట నొక ఆర్డర్లీ యుండెను. అంతట పిస్తోలు ప్రేలిన ధ్వని వినబడెను. అది ఏదో పటాకీ ధ్వని యని అతడు తలచెను. వెంటనే వెనుకనుండి యొక యువకుడు ఎల్లిసన్‌గారిపైని పిస్తోలు కాల్చెను. ఎల్లిసన్‌గారు బైసికలుమీదనుండి దుమికి అరాజకునిపైని తన పిస్తోలును కాల్చెను. గాని అరాజకుడు తప్పించుకొని పోయెను. ఎల్లిసన్‌గారికి గుండు వెన్నులోనుండి దూరి కడుపులో ప్రవేశించినది. ఒక యువకుని పోలీసువారు అనుమానముమీద అరెస్టు చేసిరి. ఇద్దరు వారిపై యుండిరని తెలిసినది.

ఎల్లిసన్‌గారి ప్రమాదకరమగు స్థితిలో లేరని తెలిసినది. ఇచట అసిస్టెంటు సర్జను ప్రథమ చికిత్స చేసెను. అసిస్టెంటు సర్జను ఎల్లిసన్‌గారిని స్పెషలు ట్రెయినులో కలకత్తా హాస్పిటలుకు తీసుకొని వెళ్లిరి.

జిల్లా వారి ప్రజల నివేదనము

బొల్లేపల్లి

(ఒక విలేఖరి)

దివిటీసలాముకు ప్రొద్దుపోయినందున మాదిగవాని కొట్టుట

ఈ పద్ధతి నిత్య సాయంత్రము దీపములు వెలిగించుట తోడనే దప్పుకొట్టుట కొన్ని కొన్ని స్థలములయందు వాడుక కలదు. ఆషాఢ బ॥ [illegible] రోజున మాదిగ [illegible]డు ప్రొద్దుపోయి వచ్చినందున దఫేదారు సా॥ దివిటీసలాం యింత ప్రొద్దుపోయి నాంక చేసెదవా అని తిట్టుటయే కాక కొట్టినాడు. కూటికి లేక కూలినాలి చేసుకొనే బీదలగు మాదిగులు దివిటీసలాము కొరకు యెక్కడ పోకపున్నచో వీరిని [illegible] యేమగును.

మాదుగులతో అరుగులు కూలకొట్టించెను

వక మంగలివాడు యెట్లో కష్టించి డబ్బు సంపాదించి ఒక పెంకుటిల్లు కట్టుక వాకిటముందర రెండు అరుగులను కట్టి సుమారు రెండు నెలలాయెను. ఆషాఢ బ॥ [illegible] రోజున పట్వారిగారి దృష్టి అకస్మాత్తుగా ఆ గృహముపై యెట్లు [illegible] మంగలివానిని పిలిచి బచ్చి బూతులుతిట్టి ..అదవా మంగలవానికి అరుగులు యెందుకు. మాదుగుల తోలించి అరుగులు కూలకొట్టించెదనని బెదరించిరి. గ్రామముల యెవ్వరు పెంకుటిండ్లు వీరిమోచటకట్టుకొని [illegible] కొరోలం.

రుద్రంకోట

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

ఆషాఢ మాసారంభము నుండి సంతతధారాపాతము వల్ల [illegible] వీధులు [illegible] వీధులన్నియు బురద సంకలితములై యున్నవి. నభోవీధి సజలజలధరాక్రాంతమై యుండుటచే సూర్యదర్శనమే లేదు. "ఆషాఢ మాసే పూర్ణిమ వర్షే" యను సామెత ఈ సంవత్సరము సార్థకమగుచున్నది.

గౌతమీ పుష్కరములు

ఈ సంవత్సరము గౌతమీ పుష్కరోత్సవము అత్యంత వైభవముతో జరుగగలదని. ప్రాతఃకాలమందు పావన గౌతమీ సలిలమున స్నానము చేసి పుణ్యములు గాన ధర్మములను జేయుదురు. [illegible] పూజలను జేయుదురు [illegible] పుష్కర దినములను [illegible]. దూరప్రదేశములనుండియు ఈ [illegible] గౌతమీ స్నానార్థము [illegible] వచ్చి [illegible] పెద్దలు [illegible] పాడకుండ [illegible] పుష్కర స్నానాదికములు [illegible] బ్రతికియున్న మరల పన్నెండు సంవత్సరములకు గదా!

లోకల్‌ఫండు పాఠశాల యెత్తివేయుట

[illegible] లోకల్‌ఫండు శాఖవారిచే ఈ గ్రామములో రెండు సంవత్సరములు క్రిందట సంస్థాపింపబడి [illegible] విద్యార్థుల సంఖ్య సంతృప్తికరముగ లేనందున యెత్తివేసిరి. [illegible] గ్రామస్థుల కోరికపై ఆ గ్రామములో స్థాపింపబడినది.

గోదావరి

గోదావరి [illegible] ప్రవహించుచున్నది. ఈ [illegible] గ్రామముల సమీపము వరకు [illegible]. ఈ విషయముగనే యిట్లున్న [illegible] వచ్చుచున్నచో ఒకటి రెండు [illegible] గ్రామవాసులు [illegible] ప్రవేశములకు [illegible] కలిగించును.

ప్రభుత్వమువారికి విజ్ఞప్తి

మహబూబునగరం జిల్లా అంరాబాదు తాలూకాలో చేరిన మారేడు యిప్పలపల్లి గ్రామములలో జూన్నా నాగిరెడ్డిగారికి మహాకి మే మాల్ గుజారినుండి సదరు అజంగారి ఆజ్ఞప్రకారం రూ. ౨౦౦౦౦ వేల యకరాల భూమి సరాసైన యిచ్చిన [illegible] సంవత్సరములు జరిగెను. ఇట్టి భూమి అఘోరమయిన కొండగుహలమధ్యనున్నది నాగిరెడ్డిగారు సుమారు ౧౦౦౦౦౦ ఒకలక్ష రూపాయల ద్రవ్యము ఖర్చుచేసి సుమారు [illegible] మైళ్ళు [illegible] బ్రిటిష్ యిలాకా గుంటూరునుండి కొంతమంది రైతులను తీసుకవచ్చి వారి యత్నము ప్రకారం శిథిలమయిన గ్రామములను పునర్నిర్మాణముచేసి యావత్తు వ్యవహారం ఆరంభించేయు సమయములో ముందు యివ్వబడిన హుకుము వ్యతిరిక్తంగా నాగిరెడ్డి భూముల [illegible] కొట్టించడం యావత్తు [illegible] మాలుగుజారినుంచి అకస్మాత్తుగా హుకుం [illegible] ఖసరిలో జారి అయినది. యింతవరకు [illegible] సంవత్సరములు అయెను. ఏలాటి న్యాయము పరిశీలించబడలేదు. నాగిరెడ్డిగారు సర్కారు లాభము గురించి ఇట్టి శిథిలమైన గ్రామములను మరల అభివృద్ధి చేయుగలందులకు ఉద్దేశించి మితిలేని ద్రవ్యము ఖర్చుపెట్టిరి యిది యెవరు యోచించరైరి నాగిరెడ్డిగారి భూముల కొరకాయి తహశీలు అంరాబాదు మొదలుకొని బాబె హుమాయూను వరకు జరుగుచున్నది. ఇట్టి వ్యవహార [illegible] లో [illegible] వీలులేదు. న్యాయ పరిశీలనలు కన్నుల చూచిన నాగిరెడ్డిగారి కష్టనష్టములు ప్రభుత్వమువారికి తేటపడును. ఇదివరకు నాజిం సా॥ జంగ్లాతు సర్కారే ఆలీ నవాయబు నాజం సా॥ సర్కారే ఆలీ అవ్వల్ తాలూకదారు సా॥ మహబూబునగరు స్వయంగా వచ్చి యావత్తు హాంకం పరిశీలించి రిపోర్టులను వ్రాసినారు. కాని కొంతమంది సాలికోద్యోగులు వ్యతిరిక్తులైనందు వల్లను వ్యవహారం తీర్మానం కోకటంలేదు. యిట్టి పరంభూముల గురించి యితర [illegible] వచ్చిన యుకులు సర్కారు హుకుం [illegible] వెంట మహా అరణ్యములో మితిలేని ద్రవ్యవ్యయంచేసి దీర్ఘకాలం వక్రీల [illegible] నష్టపడుటం యెక్కడ [illegible] సర్కారువారికి [illegible] కష్టం లేదాయెను. [illegible].

యిట్టి వ్యవహారం భూముల గ్రామాదులు [illegible] పూర్ణం [illegible] ఖసలీలో మ [illegible] సర్కారునుంచి తహశీలు [illegible] యెన్ని యో విధముల మాఫీ వరియాయితులు యిచ్చి సర్కారువారు యెంత ప్రోత్సహించినను. ఒకన్నిటు అయినను ఆమోదించక పోయెను. ఇట్టి [illegible] నష్టపడగలరు.

[illegible] జూన్నా నాగిరెడ్డి స్వయంగా మితిలేని ద్రవ్యము ఖర్చుపెట్టి [illegible] కొండగుహలందు నివసించుచు సర్కారువారి హుకుం దృష్టియందుంచుకొని [illegible] సంవత్సరములనుండి అహోరాత్రములు [illegible] నిరీక్షించుచున్నారు.

నాగిరెడ్డికి పూర్వం యిచ్చిన హుకుం [illegible] [illegible] [illegible] నాగిరెడ్డికి [illegible] హుకుమును యిచ్చి ఘోరారణ్యములో మితిలేని [illegible] హుకుము [illegible] యిచ్చినదినములకు అపారముగు వారి [illegible] చెప్పవలసినగాని యీ అన్యాయము పూర్వము శ్రీమహాభారతములోని పంచపాండవుల వనవాసముకంటె మిక్కిలి ఘోరమయిన [illegible] నాగిరెడ్డిగారికి సంభవించెను. పంచపాండవుల వారికి శ్రీకృష్ణమూర్తి సహాయకర్తగాయుండెను. కాని నాగిరెడ్డిగారికి యెవ్వరిసహాయము లేదు యీరోజువరకు శ్రీ నిజాం ప్రభువుగారి ప్రజ్ఞను ఆశించుకొని [illegible] గుహాలి [illegible] నాగిరెడ్డిగారు [illegible] తపస్సు చేస్తుయున్నారు

నాగిరెడ్డిగారి వ్యయనష్టములగురించి న్యాయంగ సర్కారునారు కనిపెట్టి వారి రుణబాధలను తొలగించడం న్యాయము. ముందు భూములకిస్తుగురించి పూర్తి రుద్దు త్వరగా కావడం అత్యావశ్యకరము.

సర్కారువారు యికనైనా త్వరగా పరిశీలించి వారికి [illegible] నష్టకష్టములను సహాయంచేసి, నిల్చినవ్యవహారంబకం

ధంకు పాలుకుయిన్వగలరని విజ్ఞప్తి. లేనిచో నాగిరెడ్డిగారికి అన్యాయదశకు చెందన్నని యూహించవచ్చును. సర్కారువారు త్వరగా పరిశీలించగలరని మనవి.

మధిర తాలుకా చొప్పకట్లపాలెం గ్రామ రైతులు

పరస్పర కలహములు కొందరి భయోపద్రవము

మహారాజశ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి

ఈ దిగువ సంతకములు అంగుష్ఠములు చేసినవారలు వ్రాసుకున్న విషయములను తమ పత్రికలో ప్రకటించుటకు ప్రార్థించుచున్నాము.

వరంగల్ జిల్లా మధిర తాలూకాలో చేరిన చొప్పకట్లపాలెం మఖ్తా గ్రామంలో నివసించుచున్న రైతులమైన మేము మఖ్తాదారు గారితో [illegible] అనుచు [illegible] కొన్ని సంవత్సరములవరకు మాలు ఆ వాలకు మహకమాలలో వ్యవహారములు జరుపుకొని చివరకు రాజీపడి రాజీనామాలు [illegible] చేసి మఖ్తేదార్లు మేము [illegible] సం॥ నుంచి అనుకూలంగా ఉంటూయున్నాము

యిప్పుడు రైతులలో మాలో మాకు మతసంబంధమైన కలహములు యేర్పడి కొందరు అనగా (౧) శీలం బ్రహ్మారెడ్డి (౨) కర్నాటి [illegible] మరెడ్డి (౩) కర్నాటి లక్ష్మారెడ్డి (౪) శీలం కోటారెడ్డి వ॥ నర్సిరెడ్డి (౫) పాలకొల్లవోబలరెడ్డి (౬) కర్నాటి కోటారెడ్డి (౭) [illegible] మల లక్ష్మారెడ్డి (౮) బొగ్గులచిన వెంకటరెడ్డి (౯) నల్లపురెడ్డి నరసిరెడ్డి వ॥ కోటారెడ్డి వగైరాలు ఒక సంఘముగా యేర్పడి మా అందరిమీద క్రోధముగా ఉంటూ మమ్ములను బాధించగల ఉద్దేశ్యముతో అనవసరమైన తగాదాలు కలిగించుతూ యున్నారు.

యిదిగాక పైన తెలిపిన సంఘమువారందరు కొంత మంది సమూహమును యేర్పాటుచేసినారు. వాండ్లతో మాలో వేమిరెడ్డి బుచ్చిరెడ్డి అనే రైతులను దెబ్బలుకొట్టి చంపగలమని అక్కడక్కడ అని భీభత్సమును కలిగించుతూ ఉన్నారు. ఈ రెండవసమూహమువారు (౧) [illegible] కోయ (౨) [illegible] గాలీబుగాడు (౩) [illegible] (౪) అప్పలుగాడు (౫) యెరుకల [illegible] (౬) ముత్తరాచనర్సిగాడు వగైరాలు కర్రలుతీసుకొని మేము వీధులలో అగుపడినప్పుడు మేము బోగాదాసు వచ్చుటకు పోవుటకు కలిగించెదుమాటలు అంటూ మాపైలలో పైరులను నష్టపరిచెదమని [illegible] కలుగజేయుచున్నారు.

ఈ విషయములన్నియు మా గ్రామమఖ్తేదారుగారితో చెప్పుకొనినప్పటికి వారు ఆ పార్టీకి (సంఘము) వ్యతిరేకముగా యేమైనా చెప్పుటయెడల గమకమైన హాని [illegible] ఉపేక్షించినారు

[illegible] మాన ప్రాణములకు ఆస్తికి నష్టముకలిగించెదరని భయము కలిగి యీ విషయములను జనాబు పోలీసు [illegible] సా॥ గారికిని మా తాలూకా పోలీసు అమీను సా॥ గారికిని మా [illegible] యెట్టి షరమును [illegible] తగిన యింతెజాం [illegible] తెలుపుకొని [illegible] యీ విషయము ప్రకటించుటకు తెలుపుకొంటిమి. మొదటి సంఘములో [illegible] (౧) శీలం బ్రహ్మారెడ్డి [illegible] (౮) బొగ్గులచిన వెంకటరెడ్డి అనే యిద్దరు [illegible] [illegible].

ఇట్లు
౧ వేమిరెడ్డి కోటారెడ్డి [illegible]
[illegible] వేమిరెడ్డి [illegible]
[illegible] వేమిరెడ్డి [illegible]

నవకేసరి జ్యోతిష్యము

పరిజ్ఞానము ఉచితము

మీరు ఫలము తెలుసుకొనుటకు ఉత్తరము వ్రాయునపుడు వయస్సును తెలిపిన భూత భవిష్యద్వర్తమాన ఫలమును ఉచితముగా కొన్ని ఫలములు సూచించెదము తపాలలు సొంత [illegible] ౦-౯-౦ [illegible] పంపవలెను. మేము సూచించినఫలము తృప్తికరమయినయెడల భవిష్యత్తును గురించి మూడు ప్రశ్నలకు ను ౧ రెండుసంవత్సరముల ఫలము వ్రాయుటకు రు ౩ లు పూర్తిగా ఆయుః ఫలమునకు రు ౫ లు స్వయముగావచ్చి విచారించువారు ఒక రూపాయ మాత్రము చెల్లించవలెను.

చిరునామా [illegible] నం. 510-A కెసిడెన్సి [illegible] (రెసిడెన్సి) పోలీసు స్టేషను [illegible]
హైదరాబాదు (దక్కన్)

అద్భుతయోగ బలప్రదర్శనము

అతి కష్టసాధ్యమగు యోగవిద్యను సమగ్రముగ నభ్యసించి మహామహిమలను జూప సమర్థులై అనేక దేశములందు సంచరించుచు యోగ మహాత్మ్యమును ప్రత్యక్షముగ జూపుచు ఏతద్విద్యా ప్రచారమును వివిధవిధముల ప్రోత్సహించుచు, నెల్లూరునకు బెంగుళూరు పురనివాసులును, అగ్నిష్టోమాద్యనేక క్రతుకర్తలునగు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన యోగీశ్వరులు పి. వి. శంకర నారాయణ శాస్త్రిగారు సుమారు ౨౦ దినముల క్రిందట విచ్చేసిరి. వీరు బెంగుళూరు నందు రాజయోగ విద్యాశ్రమము నొకదానిని నెలకొల్పవలె ననియు దానిని ప్రతిష్టించి వనదుర్గాసప్తాహ క్రతువొకటి చేయవలయు ననియు సంకల్పించి తత్కార్య నిర్వాహకమునకై నెల్లూరు నందలి యోగ విద్యాభిమానుల సహాయ్యమును కోరుచు అద్భుత బలప్రదర్శనములను చేసి చూపిరి. అందలి ముఖ్యమైనది వీరుచూపిన లంభికా యోగ సమాధి. అయిదు అడుగుల లోతుగల గుంటయందు ఒక పెద్దపెట్టెనుంచి యోగీశ్వరుల వారందానియందు పెట్టెను మూయించి వేసిరి. తరువాత పెట్టెను మట్టిలో పూడ్చివేసి దానిపైన సుమారు ౩ అడుగుల ఎత్తు మట్టిపోసి పూడ్చివేసి పైన గట్టిగా [illegible] దిమ్మిసవేయ బడెను. ఒకగంట తరువాత మట్టిని తీసి పెట్టె బయటికి తేబడె. పెట్టె తెరచిన చూచు నాల్గు నిముషములలోపల పూర్తి [illegible] యుక్తులై యోగీశ్వరులవారు లేచి నిలువబడి చూపరులకు అత్యంతాశ్చర్యమును గలిగించిరి. [illegible] సంవత్సరముల వయస్సుగల వీరిట్టి గొప్ప ప్రదర్శనముచేసి చూపుట [illegible] కలిగింపదు! ఇట్టి యోగాభ్యాస [illegible] తమపైన [illegible] సులభముగా పోనిచ్చుకొనగలడనియు యోగశక్తికి గల సామర్థ్యము అపారమైనదనియు తెలిపిరి. కాని శ్రీ యోగీశ్వరులవారిని అంతకంటెను ఎక్కువగా పరీక్షింపవలసిన అవసరమెవ్వరికిని కనబడకుండెను.

మఱియును కాకుమానివారి సత్రమున వారు తపస్సు, శ్రీచక్రపూజలు ఇత్యాదులు జరుపుకొను సమయమున భక్తులకు తీర్థప్రసాదములిచ్చుచు కోరినవారికి యోగాభ్యాస క్రమమును తెలుపుచు మ|| రా|| రా|| శ్రీ రంగస్వామి అయ్యంగారు, నెల్లూరు సబుజెడ్జిగారు, రిటైర్డు సబుజడ్జి కోట నరసింహం పంతులుగారు ఇంకను అనేకమంది పెద్దమనుష్యులయెదుట అనేకకష్టతరములైన ప్రదర్శనములనుచూపి ప్రజలకు యోగవిద్యాప్రభావములను ప్రకటించిరి. రెండు కనుగ్రుడ్లను కాలి బొటనవ్రేలితో పైకితోసి బొటనవ్రేల్ను నయిన రంధ్రములోనికి ఒక్క అంగుళ పర్యంతము పోనిచ్చియు ముక్కులలోనికి అట్లే కాలిబొటనవ్రేల్ను జొనిపియు, నిట్టివియనేకప్రదర్శనములను చూపియు యోగవిద్యవలన సకల దరిద్రములు నశించుననియు యోగము భోగ మోక్షముల నిచ్చుననియు తెలిపిరి.

ఎవ్వరికైనను యోగవిద్యయందు [illegible] గల సందేశములను వీరికి తెలిపినయెడల మిక్కిలి ఆదరముతో ప్రత్యుత్తరమిత్తురు. ఎవరైనను అపేక్షించి [illegible] వసతులను గలుగ జేసినయెడల వారు [illegible] స్వయముగ విచ్చేసి తగు సహాయమును జేయుదురు. విలాసము: [illegible] శారదా చంద్రమౌళి [illegible] భవనము, పిరన్నాస్ గార్డన్, సెకెండ్ బ్లాక్, బెంగుళూరు కంటోన్మెంట్. (ఆంధ్ర)

సరిహద్దు జాతులవారికి మధ్య యుద్ధము

డీరు నవాబుపైని అలింగరు ఫకీరు దాడి వెడలుట

విరుసు ఆఫ్రిడీల పితూరిలో నాయకత్వము వహించిన అలింగరు ఫకీరు జండలులోనున్న డీరు నవాబు దేశముపై దాడివెడలెను. నవాబు సోదరుడగు అలంజరుఖాను తన సేనలతో ఫకీరుకు సహాయుడయ్యెను. ఫకీరు సలైయిజాయి సైన్యము సిద్ధపరచెను. విరుసు అలింగరు ఫకీరు నూల్కండుకు 10 మైళ్ల దూరమునయున్న చకదారాలోని బ్రిటిషు సైన్యమును తలపడగోరెను. అపుడు డీరు నవాబు అందులకు నిరోధమును కలిగించెను. ఫకీరు సేనలు తన దేశముగుండ రాగూడదని చెప్పుటయే గాక పంచకోరా నదిమీదనున్న వంతెననుగూడ నవాబు తగులబెట్టించెను. అందువలన ఫకీరు మరల కొంత సైన్యమును సమకూర్చుకొని నవాబు దేశముపై దాడివెడలెను. కొన్ని వారములపాటు యుద్ధము జరిగిన పిమ్మట ఫకీరు సేనలను నవాబు పూర్తిగా నోడించెను. ఫకీరు సేనలు పలాయనమయ్యెను. ఫకీరు అప్పటినుండియు ఎటులైన నవాబు నోడింపవలెనని యోచించుచుండెను. నవాబు నోడించిన పిమ్మట చకాదారాను [illegible] నుద్దేశముతో నతడిప్పుడు కొలది సైన్యమును సమకూర్చెను. నవాబు సోదరుడగు అలంజరుఖాను సహాయములనుగూడ బడసెను. కొన్నియేండ్ల క్రితము నవాబు తన సోదరుడగు అలంజరుఖానును తన దేశమునుండి తరిమివేసెను. మహోమాయి ఉత్మనఖేలులకు సంబంధించిన నూరియొక్క సేన దక్షిణమునుండి జాండలును తలపడుచుండెను. డీరు నవాబు తమ దేశముపై దాడి వెడలును [illegible] తులు [illegible] యలుదేరుటచే మహోమాయి సైన్యము జాండలునుండి వెడలిపోయెనని యిటీవల తెలిసినది. సలరుజయి సైన్యమింకను జాండలును [illegible] చేయుచున్న కొండలమీదనే యున్నది. ఇంకను సైన్యమును చేర్చుటకు ఫకీరు [illegible] తెగవారి [illegible] సంప్రదాయము చేయుచున్నాడు.

"మీరు పంచకోరా నదిమీద మరల వంతెన కట్టించవలెను. మేము చకదారాపైకి వెళ్లుటకు అనుమతి నియ్యవలెను" అని ఫకీరు నవాబును కోరెను. కాని అందులకు నవాబు యెంతమాత్రమును సమ్మతింపలేదు. ఫకీరు సైన్యమును తాను తరిమివేయగలనని నవాబు నమ్ముచున్నాడు. నవాబు సేనలను ఫకీరు సేనలు పూర్తిగా నోడించినచో నప్పుడీ సమస్యలో కొంత విషమస్థితి కలుగవచ్చును గాని అంతవరకును యిది కేవలము స్థానికముగానే యుండును.

కొచ్చిన్ నంబూద్రి బిల్లు

సెలెక్టు కమిటీవారియెదుట సాక్ష్యము

యువకులు అభివృద్ధికోరుట
ముసలివారు అభివృద్ధికాటంకము చెప్పుట

ఇటీవల కొచ్చిన్ నంబూద్రి బిల్లుమీద సెలెక్టుకమిటీవారు సాక్ష్యముగైకొనినప్పుడు హృదయంగముగా నుండెను. ఒక్క యువకులు మాత్రమే కమిటీవారి యెదుటికివచ్చి సాక్ష్యమివ్వదలపెట్టిరి. ముసలివారిలో చాల కొద్దిమంది మాత్రమే వచ్చి సాక్ష్యమిచ్చిరి. యువకులు నంబూద్రిలలో నందరును వివాహ మాడవలెననియు, ఒక్క పెద్దవాడు మాత్రమే వివాహమాడి తక్కిన సోదరులందరు నాయరు అంబలావసి స్త్రీలను నుంచుకొను ఆచారమును రద్దుచేయవలెననియు చెప్పిరి. మరియువారు బహుభార్యాత్వమును రద్దుచేయవలెననియు శుల్కములనిచ్చు పద్ధతి రద్దుచేయవలెననియు, బాధ్యతతో కుటుంబ నిర్వాహణము చేయుపద్ధతుల నేర్పరుపవలెననియుకోరిరి. ముసలివారు యిట్టి అభివృద్ధికి ఆటంకము చెప్పిరి. ఈ విషయమును విచారించుటకు ప్రత్యేకముగా ప్రభుత్వమువారిచే నియమింపబడిన శ్రీ సభ్యురాలి మోముచూచుటకు గూడ వారు నిరాకరించిరి. ఆమె యడిగిన ప్రశ్నలకుగూడ వారు ప్రత్యుత్తరముల నివ్వ నిరాకరించిరి. అధ్యక్షుడు ఆమె ప్రశ్నలడుగకుండ చేయవలసివచ్చెను. ఇట్టి సందర్భములో తుప్పక నంబూద్రియను ఒకరిని పరీక్షించుటను అధ్యక్షులు నిరాకరింపవలసి వచ్చెను. ఘోషాపద్ధతిని వదలివచ్చిన స్త్రీ తనకగుపడకుండుటకు తానే బురఖా ధరింపదలతునని కల్లెంపల్లిర నంబూద్రియను ముసలి సెలవిచ్చెను.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు:—బొంబాయి

రాష్ట్ర శాఖలు:— హైదరాబాదు, సికింద్రాబాదు, జాల్నా, షైలు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు ఈ రాష్ట్రములోని ఉత్తరహిందుస్థానములోని తమ శాఖలవల్ల వ్యాపారస్తులకు, ప్రజలకు కలిగించుచున్న సదుపాయములు ఇప్పటి కందరకు తెలిసియేయున్నవి.

కరెంటుఅకౌంట్లు హాలీ, కల్దారులలో నుంచబడును. కల్దారునిల్వ సొమ్ము విషయములో సంవత్సరము పొడుగునను ప్రతినెల నిలువలోని కనీసపు మొత్తముమీద ౨ ౦/౦ చొప్పున వడ్డి ఇవ్వబడును. హాలీ నిల్వసొమ్ము విషయములో జనవరినుండి జూన్ వరకు ప్రతినెల నిలువరుపాయలు కనీసపు మొత్తముమీద నివ్వబడును.

సేవింగ్సు అక్కౌంట్సుకూడ హాలీ కల్దారులలో నుంచబడును. ౫ రుపాయలు మొదలుకొని రూపాయలు ౧౦౦౦ వరకు ప్రతినెల కనీసపు నిలువ సొమ్ముమీద, కల్దారునకు ౪ ౦/౦ చొప్పునను, హాలీకి ౩½ ౦/౦ చొప్పునను వడ్డి ఇయ్యబడును. ప్రతివారము హాలీ కల్దారులు రెండింటిలో ఒకేసారి లెక్కలుంచుకొని వ్యవహరింపవచ్చును. సొమ్ము వాపసుకొనుట వారమునకు రెండుసార్లే, తీసుకొనుహాలీలుకాని కల్దారులుకాని ఒకేసారి రూపాయలు ౧౦౦ లకు మించకూడదు.

రూపాయలు ౧౦౦ లేక, అంతకుమించిన పైకము పండ్రెండు నెలలకు ౪½ ౦/౦ చొప్పున ఫిక్సిడు డిపాజిట్సుగా తీసుకొనబడును. ఇతర ధరలను గూర్చి బ్యాంకులో విచారించవలయును.

హిందుస్థానముల అన్ని స్థలములయందు చెక్కులు హుండీలు, డివిడెండు వారంట్లు కొద్దిఛార్జిలో వసూలు చేయబడును. ఏదో నామకార్థపు చార్జిమీద సెంట్రల్ ట్రెజరీనుండి జమపద్దుల కొరకు పే ఆర్డర్లు (ఖంచములు) వసూలు చేయబడును. షేర్లు బ్రిటీషుగవర్నమెంటు, నిజాంగవర్నమెంటు సెక్యూరిటీలు కొనుట, కొనుట వ్యవహరించబడును.

ఇతరమైన ప్రత్యేక వివరములు కావలసినచో ఆఫీసుకు వ్రాయుడు.

ది స్టార్ ఆఫ్ ఇండియా

ఐ. అండు జి. అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి ప్రావీణ్యముగల ఆక్చువెరి మ. రా. రా. శ్రీ. కె. బి. మాధవ, ఎం. ఏ. ఏ ఐ. ఏ. గారొసంగిన అభిప్రాయము.

„ బాహ్యమగు కర్షక సముదాయము లకును మధ్య తరగతి జనులకును ఇన్‌షూరెన్సు ఆఫీసుల సహాయము గలుగనటువంటి ఇతరప్రజలకు మితవ్యయము ఇన్‌షూరెన్సును గురించియు మరణము మొదలగు అపాయకర రక్షణా పద్ధతులను గురించియు బోధపరచవలసిన తరుణము ఆసన్నమైయున్నది. కావున డాక్టరు పరీక్షలేక శాస్త్రీయమగు స్వల్పవ్యయ పద్ధతులతో పరిమితముగా ఇండస్ట్రియల్ ఇన్‌షూరెన్సు స్కీములను ఆచరణానికి తేవలసిన అవసరమున్నది „

స్టార్ పాలసీయే యీ అవసరములను పూర్తిచేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకసారు ఇన్‌షూరెన్సు కంపెనీలు అసంఖ్యాకములుగా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (ఆక్చువెరి) యొక్క సహాయ సమ్మతులు లేని యీ కంపెనీల బారినుండి తప్పించుకొనుటకూడ ప్రజలకు అవసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఏజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. చీఫ్ సెక్రెటరి హనుమకొండ వారి ఆఫీసుకు వ్రాయుడు.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

... సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4½%
... సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కరెంటు ఎక్కౌంట్లు (జనవరినుండి జూన్‌వరకు)	3½%
కల్దారు కరెంటు ఎక్కౌంట్లు (జూలైనుండి డిసెంబరువరకు)	2%

ఎక్కౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దారులోను తెరువ వచ్చును.

ఫిక్సిడ్ డిపాజిట్లు తీసుకొన బడును.

ఇతర వివరములు, బ్యాంకునందు తెలుసుకొన వచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

ఓ. యస్. ... స్త్రీ ఎం. ఏ. సర్. ఎ. ఐ. బి సెక్రటరీ } ఎస్. ఎమ్. ఎస్ విజయం ఏజంటు

కొత్త ఖుబూలియతులు ప్రామసరీనోట్లు

అనుకూలమగు షరతులు

క్రొత్త పద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారు చేసియున్నాము. ప్రతులు మిగులుటలేదు. ఆలస్యము చేసిన దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.

శ్రీకృష్ణభవను హోటలు

ఆబిడ్ బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచి భోజనము సకాలములో లభించును. ఇష్టమైన ఫలాహారములు దొరుకును. ప్రయాణీకులకు సౌకర్యములుగలవు, స్టేషనకి సామానులు మోసికొనిపోవు ఈహోటలు లభించును కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel.

భగత్‌లాల్ నారాయణ్‌జీ అత్తరు వ్యాపారము

మజ్లీ కమాన్ హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ విదేశీ అత్తరులు, తైలములు అగరుబత్తీలు కుంకుమపువ్వు ఛాయాసబ్బులు మొదలగునవి అమ్మబడును

గోలకొండ బుక్ డిపో

గ్రంథము	వెల
౧. క్షత్రియులనిర్ణయచంద్రిక	౧—౪—౦
౨. వంశోద్ధరణము	౦—౮—౦
౩. కమ్మలురాజుల వంశావళి	౦—౨—౦
౪. గయోపాఖ్యానము	౦—౬—౦
౫. కృష్ణాలహరి	౦—౨—౦
౬. చార్మినార్ (పద్యములు సచిత్రము)	౦—౪—౦

షరా:— వ్యాపారస్థులకు మంచి కమీషను ఇయ్యబడును. వెంటనే వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజర్ గోలకొండబుక్ డిపో

పత్తర్ బజారు హైదరాబాదు దక్కన్

... నిలబడకయు, వరములు ... అగ్ని మాంద్యము, నరముల బలహీనత ... లకు నానుక ప్రపంచ ప్రసిద్ధి జెందిన ...

ఆటంక నిగ్రహ మాత్రలు

అమ్మోనియాగు మందు

౫౦ సంవత్సరములనుండి ప్రసిద్ధి నున్నది.

... మాత్రల ... 1 రూ

4 రూపాయలు ... డబ్బులు

ఉచితము! ఉచితము!

కామ శాస్త్రము

ఆరోగ్యమునకు, ఐశ్వర్యమునకు

అభివృద్ధికి చక్కని దారిచూపునది

ఉచితముగా పోస్టుఖర్చుకూడ లేకుండ పంపబడును.

కావలసినవారు ఈక్రిందివారికి వ్రాయుడు:—

ఆటంక నిగ్రహ ఫార్మసి

..., ... మదరాసు

సన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

౧౯౩౧ సంవత్సర నివేదిక

అమలులోనుండు అస్యూరెన్సులు	...	...	రు. [illegible]
చెల్లింపవలసిన క్రొత్త అస్యూరెన్సులు	...	...	,, [illegible]
మొత్తము రివిన్యూ	...	...	,, [illegible]
మొత్తము వ్యయము	...	...	,, [illegible]
పాలసీదార్లకు పేమెంటులాభములు (౧౯౩౧)	...	...	,, [illegible]
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు లాభములు		...	[illegible]
అధికము, సంభావ్యత, రిజర్వు	...	...	[illegible]
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకుకలసి	...	...	[illegible]
ఆస్తులు (౩౧ డిసెంబరు ౧౯౩౧)		...	[illegible]
ఫండ్సు	..	...	[illegible]

"పాలసీదార్లకు లాభములు చెల్లించినవిగాని, నియమించినవిగాని. మొత్తము [illegible] లు లేక సంవత్సర మొత్తమాదాయములోని ప్రీమియం ... కంటె హెచ్చని చెప్పవచ్చును. పై సంఖ్యలవలన, యీ నివేదిక చాలా బాగున్నది"

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయును.

అన్ని వివరములకు: —

ఎ. కె హారన్

చీఫ్ ఏజంటు 2095 సుల్తాన్ స్ట్రీటు సికింద్రాబాదు

స్వదేశి స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశి కాగితములు ... అన్ని రకముల పెన్సిళ్లును, ప్రింటింగు ఇంకులు, ... దొరకును. ... ఇంగ్లీషు ...

ది దక్కన్ ... అండ్ కో
(మద్రాసు ... ఏజంట్లు)
కోఠీ, హైదరాబాదు.

కొలంబియన్ ప్రెస్

మావద్ద కొలంబియా ప్రెస్ విక్రయమునకు సిద్ధముగానున్నది. మంచి స్థితిలో నున్నది. చిన్నముద్రాక్షరశాలకు ఉపయోగపడును. కొనుగోలు చేయగోరువారు వివరములకు దిగువ వారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
... (తూప్ఖానా)
హైదరాబాదు

గోలకొండ పత్రిక

తూప్ఖానాబజారు హైద్రాబాదు దక్కన్

సంవత్సరము చందా

రు. ౭—౦—౦

ఆరు ,, ౩—౮—౦

విడి పత్రిక ౦—౧—౪

REG No N 45

Reg No. M 2185

STAMP

Printed & Published by G. Rama Krishna Reddy at the Golkonda Press ... Hyderabad and Edited by K. Balakrishna Reddy